www.andhrajyothy.com
# ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
గురువారం | 24-4-2025 | Visakhapatnam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | విశాఖపట్నం




చంద్రమౌళి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. చిత్రంలో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యేలు గణబాబు, విష్ణుకుమార్‌రాజు, తదితరులు ఉన్నారు



శాంతి ర్యాలీలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. చిత్రంలో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే గణబాబు, గంటా శ్రీనివాసరావు, వంశీకృష్ణ, బీజేపీ నగర అధ్యక్షుడు పరశురామరాజు, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, తదితరులు ఉన్నారు

# విషాదం

## కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి

- నగరవాసుల దిగ్ర్భాంతి
- మృతుడు విశ్రాంత బ్యాంకు ఉద్యోగి



జేఎస్ చంద్రమౌళి (ఫైల్ ఫొటో)

విశాఖపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో నగరవాసి, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి జేఎస్ చంద్రమౌళి ప్రాణాలు కోల్పోవడం అందరినీ దిగ్ర్భాంతికి గురిచేసింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన జేఎస్ చంద్రమౌళి (68) స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేసి, ఉద్యోగ విరమణ అనంతరం నగరంలో స్థిరపడ్డారు. పాండురంగాపురంలో భార్య నాగమణితో కలిసి ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద అమ్మాయి నీహారిక. గీతంలో బీటెక్, అమెరికాలో ఎంఎస్ చేసింది. వివాహం అనంతరం అమెరికాలో ఉంటోంది. రెండో అమ్మాయి అనిమిత్రా. గీతంలో బయో టెక్నాలజీ చదివింది. భర్త సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. అమెరికాలో ఉంటున్నారు. ఉద్యోగ విరమణ చేయడం, కుటుంబ బాధ్యతలు తీరిపోవడంతో స్నేహితులు, బంధువులతో చంద్రమౌళి దంపతులు సంతోషంగా గడుపుతున్నారు. ఉన్నంతలో ఎదుటివారికి సహాయం చేయడం, ఇతరులకు మేలు జరిగేలా మంచి సలహాలు ఇవ్వడంతో చంద్రమౌళి తాను నివాసం ఉంటున్న అపార్టుమెంట్‌లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఆయన స్నేహితులైన అప్పన్న, శేషగిరి కూడా ఉద్యోగ విరమణ చేశారు. ముగ్గురు స్నేహితులు కుటుంబాలతో ఈనెల 18న కశ్మీర్ విహారయాత్రకు వెళ్లారు. 25న తిరిగి నగరానికి చేరుకునేలా టూర్ ప్లాన్ చేసుకున్నారు. కానీ అనంతనాగ్ జిల్లాలోని పెహల్గాంలో మంగళవారం ఉగ్రవాదులు జరిపిన దాడిలో చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో నగరవాసి ఒకరు ప్రాణాలు కోల్పోయారన్న వార్త మంగళవారం ఉదయం చానెళ్లలో చూసి అందరూ అవాక్కయ్యారు. పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా నివాళులు అర్పించారు. ఇలాంటి ఘటనలు హేయనీయమంటూ ముక్తకంఠంతో ఖండించారు.

# టెన్త్‌లో 89.14% పాస్

## రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో విశాఖపట్నం జిల్లా

- గత ఏడాది కంటే ఉత్తీర్ణత 2 శాతం తగ్గినా మెరుగైన స్థానం
- పరీక్షలకు హాజరైనవారు 28,435 మంది
- ఉత్తీర్ణులైనవారు 25,346...
- బాలికలదే పైచేయి
- 21,833 మందికి ప్రథమ శ్రేణి, 2,367 మందికి ద్వితీయ శ్రేణి, 1,147 మందికి తృతీయశ్రేణి

విశాఖపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విశాఖ జిల్లా 89.14 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. గత ఏడాది 91.15 శాతంతో ఎనిమిదో స్థానంలో నిలవగా, ఈ సంవత్సరం 2.01 శాతం (89.14%) తగ్గినా తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. ఉత్తీర్ణతలో బాలురు కంటే బాలికలు ముందంజలో ఉన్నారు. జిల్లాలో మొత్తం 28,435 మంది పరీక్షలకు హాజరుకాగా 25,346 మంది (89.14 శాతం) ఉత్తీర్ణత సాధించారు. బాలురు 15,040 మందికిగాను 13,288 మంది (88.32 శాతం), బాలికలు 13,390 మందికిగాను 12,058 (90.05 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు.

రాష్ట్రస్థాయిలో పార్వతీపురం మన్యం, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా, విశాఖపట్నం జిల్లా మూడో స్థానం సాధించింది. రాష్ట్రంలో అత్యధికంగా విశాఖ జిల్లాలో 21,833 మంది ప్రథమ శ్రేణి సాధించగా, 2,367 మంది ... మిగతా 2వ పేజీలో



ఆళ్ల లిఖిత (599/600)



నారాయణశెట్టి సాయి తన్వి (599/600)



అబ్దుల్ సమీరభాను (598/600)



హృదయ శాంతి (598/600)



అనన్య (597/600)



డి.దాయివిక్ (597/600)

### ఐఐటీలో ఇంజనీరింగ్ చేయడమే లక్ష్యం

**599 మార్కులు సాధించిన లిఖిత**

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): తన కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సహకారంతో పదో తరగతిలో మంచి ఫలితాన్ని సాధించగలిగానని ఆళ్ల లిఖిత తెలిపింది. 600 మార్కులకు 599 సాధించి, రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచిన ఆళ్ల లిఖిత ఎంవీపీ కాలనీ భాష్యం విద్యా సంస్థలో పదో తరగతి చదివింది. తండ్రి సురేష్ గీతం కళాశాలలో పనిచేస్తున్నారు. తల్లి అరుణ గృహిణి. ఐఐటీలో ఇంజనీరింగ్ చేయడం తన లక్ష్యంగా లిఖిత పేర్కొంది.

### ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత

- 42.17 శాతంతో ఏయూ ఉన్నత పాఠశాల చివరి స్థానం

జిల్లాలో ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇంకా ప్రభుత్వ యాజమాన్యంలో 10 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించగా, ఏయూ యాజమాన్య ఉన్నత పాఠశాల 42.17 శాతంతో అట్టడుగు స్థానంలో నిలిచింది.

**విద్యార్థులు, టీచర్లకు కలెక్టర్ అభినందన**

పదో తరగతి ఫలితాల్లో విశాఖ జిల్లా మూడో స్థానం సాధించినందుకు విద్యార్థులు, టీచర్లు, విద్యాశాఖ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అభినందించారు. బుధవారం ఫలితాలు వెల్లడి ... మిగతా 2వ పేజీలో

**యాజమాన్యాల వారీగా పాఠశాలల్లో ఉత్తీర్ణతా ఫలితాలు**

| యాజమాన్యం | మొత్తం | ఉత్తీర్ణులైనవారు | శాతం |
|---|---|---|---|
| ఎయిడెడ్ | 521 | 412 | 79.08 |
| బీసీ సంక్షేమం | 255 | 251 | 98.43 |
| ప్రభుత్వ | 745 | 509 | 68.32 |
| కేజీబీవీ | 111 | 108 | 97.30 |
| మునిసిపల్ | 2,176 | 1,617 | 74.31 |
| ప్రైవేటు | 18,135 | 17,313 | 95.47 |
| రెసిడెన్షియల్ | 85 | 85 | 100 |
| సాంఘిక సంక్షేమం | 196 | 174 | 88.78 |
| గిరిజన సంక్షేమం | 116 | 100 | 86.21 |
| జడ్పీ | 6,165 | 4,777 | 77.6 |
| మొత్తం విద్యార్థులు | 28,496 | 25,346 | 89.14 |

# రైల్వేస్టేషన్ పునర్నిర్మాణంపై నీలినీడలు

**ముందుకుసాగని పనులు**

- అమృత్ భారత్ కింద రూ.456 కోట్లు మంజూరు
- అదనపు ప్లాట్‌ఫారాలు, మౌలిక వసతుల కల్పనకు సమగ్ర ప్రణాళిక
- గోతులు తవ్వి వదిలేసిన వైనం
- పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్
- మరొకరికి అప్పగించినా పురోగతి లేదు
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు



జ్ఞానాపురం వైపు తవ్వి వదిలేసిన గుంతల్లో చేరిన వర్షపునీరు.

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ప్రధాని నరేంద్రమోదీ ఎంతో అట్టహాసంగా ప్రకటించిన 'అమృత్ భారత్' పథకం విశాఖపట్నంలో అమలు కావడం లేదు. రాష్ట్రంలో 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి స్వయంగా ఆయనే వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. అందులో దువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, అరకులోయ, కొత్తవలస, విజయనగరం తదితర స్టేషన్లతో పాటు విశాఖపట్నం కూడా ఉంది. ఒక్క విశాఖపట్నం స్టేషన్ పునర్నిర్మాణానికే రూ.456 కోట్లు కేటాయించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అదనపు ప్లాట్‌ఫారాలు, ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని సమగ్ర ప్రణాళిక రూపొందించారు. అయితే విశాఖ స్టేషన్‌తో పాటు ప్రారంభించిన ఇతర స్టేషన్ల అభివృద్ధి పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. కానీ విశాఖపట్నం చూస్తే రెండేళ్ల క్రితం తవ్విన గోతులు వెక్కిరిస్తున్నాయి.

**కాంట్రాక్టర్‌తో వివాదం**

విశాఖలో ప్రస్తుతం ఎనిమిది ప్లాట్‌ఫారాలు ఉండగా జ్ఞానాపురం వైపు అదనంగా మరో రెండు ప్లాట్‌ఫారాలు నిర్మించాలని ఈ పథకంలో పనులు చేపట్టారు. అటు వైపు



ఎనిమిదో నంబరు ప్లాట్‌ఫారానికి వెళ్లే ముఖద్వారం

ద్వారం మూసేసి, జ్ఞానాపురం వైపు చెట్లు తొలగించి, స్థలం చదును చేసి, పిల్లర్ల నిర్మాణానికి భారీ గోతులు తవ్వారు. ఏమైందో ఏమో కాంట్రాక్టర్ మధ్యలో పనులు ఆపేశారు. సాంకేతిక కారణాలు చూపిస్తూ ఎక్కడివక్కడ వదిలేశారు. ఈ విషయం కోర్టు వరకు వెళ్లింది. ఆ కాంట్రాక్టర్‌ను తొలగించారు. కొత్తగా టెండర్లు పిలిచారు. దానిని ఖరారు కూడా చేశారని చెబుతున్నారు. కానీ పనులు మాత్రం ప్రారంభించడం లేదు. దీనిపై స్థానిక నాయకులు పెద్దగా దృష్టిపెట్టడం లేదు. పక్కనే ఉన్న రైల్వేస్టేషన్ల పనులు పూర్తయిపోతున్నా ఏమీ పట్టనట్టుగానే ఉంటున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన డీఆర్ఎం ... మిగతా 2వ పేజీలో



రుషికొండ బీచ్‌లో పేరుకు పోయిన వ్యర్థాలు

# రుషికొండ బీచ్‌పై వీడని నిర్లక్ష్యం

- తీరం పొడవునా వ్యర్థాలే
- ఇదేనా నిర్వహణ తీరు?

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కలిగిన రుషికొండ బీచ్‌పై నిర్లక్ష్యం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇటీవల పలువురి ఫిర్యాదుపై నెదర్లాండ్ బృందం తాత్కాలికంగా బ్లూ ఫ్లాగ్ గుర్తింపును ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంతో జిల్లా అధికారులంతా కలిసి పదిహేను రోజులు పనిచేసి అన్ని సరిచేశారు. నెదర్లాండ్ బృందం వచ్చి బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పునరుద్ధరించి వెళ్లిపోయింది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి, తదితరులు వచ్చి జెండా ఎగురవేశారు. పర్యాటకులు పెరిగేలా పరిశుభ్రత కొనసాగేలా చర్యలు తీసుకున్నామని, ఇక ఏమీ కాదని ప్రకటించారు. ఇటీవలె ఏపీటీడీసీ కూడా ఈ బీచ్ నిర్వహణ బాధ్యతలు కాంట్రాక్టర్‌కు అప్పగించేందుకు ప్రకటన జారీచేసింది. ఆ టెండర్ ఖరారు కాలేదు. జిల్లా అధికారులే బీచ్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. అయితే గత కొద్దిరోజులుగా బీచ్‌ను శుభ్రం చేయడం లేదు. ఎక్కడెక్కడి నుంచో చెత్త అంతా కొట్టుకువచ్చి పేరుకుపోతోంది. దానిని ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాల్సి ఉంది. కానీ చూసీచూడనట్టు ... మిగతా 2వ పేజీలో

# విశాఖలో ఈఎస్ఐ మెడికల్ కళాశాల

## తొమ్మిదేళ్ల క్రితం ప్రతిపాదన

- అప్పట్లో కార్యరూపం దాల్చని వైనం
- తాజాగా మరోమారు కేంద్రం ప్రకటన
- పారిశ్రామిక వర్గాల్లో హర్షాతిరేకం
- శీలానగర్‌లో నిర్మిస్తున్న ఆస్పత్రి వద్ద భూమి కేటాయిస్తే వెసులుబాటుగా ఉంటుందనే అభిప్రాయం



శీలానగర్‌లో నిర్మితమవుతున్న ఈఎస్ఐ ఆస్పత్రి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం రాష్ట్ర ఆర్థిక రాజధానిగానే కాకుండా పారిశ్రామిక రాజధానిగా కూడా వర్ధిల్లుతోంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పెద్ద సంఖ్యలో భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఇంకా హైడ్రోజన్ హబ్, ఆర్సెలర్ స్టీల్ ప్లాంటు, బల్క్ డ్రగ్ పార్క్ వంటివి ఏర్పాటు కాబోతున్నాయి. పరిశ్రమల్లో పనిచేస్తున్న వారి సంఖ్య సుమారుగా ఐదు లక్షలు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరగనుంది. వారికి ఉపయోగపడేలా విశాఖపట్నంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) మంగళవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం పది మెడికల్ కాలేజీలు పెడతామని అందులో విశాఖపట్నం కూడా ఉందని వెల్లడించింది. ఈ ప్రకటనతో ఉత్తరాంధ్ర పారిశ్రామికవేత్తలతో పాటు కార్మికులు కూడా హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు.

పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) ద్వారా ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత విశాఖలో కొత్త ఈఎస్ఐసీ ఆస్పత్రి నిర్మాణానికి రూ.384 కోట్లు మంజూరుచేసింది. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న సమయంలో నాటి కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి 2016 ఏప్రిల్ 11న శీలానగర్‌లో ఈ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పుడే మరో ఐదు ఎకరాలు కేటాయిస్తే మెడికల్ కాలేజీ కూడా ఏర్పాటుచేస్తామని ... మిగతా 2వ పేజీలో

**40 శాతం సీట్లు కార్మికుల పిల్లలకే**

ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ ఏర్పాటైతే అందులో 40 శాతం సీట్లు వివిధ పరిశ్రమల్లో పనిచేస్తూ ఈఎస్ఐసీ సేవలు అందుకునే కార్మికుల పిల్లలకు లభిస్తాయి. చాలా తక్కువ ఫీజుతో ఎంబీబీఎస్ చదివే అవకాశం దక్కుతుంది. అది పూర్తిచేసిన వెంటనే వారికి ఈఎస్ఐసీ ఆస్పత్రుల్లోనే ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. ఇటు ఉద్యోగం చేస్తూ అటు పీజీ చదువుకునే వెసులుబాటు కల్పిస్తారు. ఈఎస్ఐసీ వద్ద వేల కోట్ల రూపాయల నిధులు ఉన్నాయి. వాటిని కేవలం వైద్య సేవలకు ఉపయోగించాలనే నిబంధన ఉండడంతో నాణ్యమైన వైద్య విద్య, వైద్య సేవలపై దృష్టిపెడుతోంది. మెడికల్ కాలేజీకి సుమారు 15 ఎకరాల వరకు భూమి అవసరం అవుతుంది.

## విశాఖ కేంద్రంగా జల వనరుల శాఖ డివిజన్

- మంత్రి నిమ్మల రామానాయుడు హామీ

విశాఖపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో జల వనరుల శాఖ డివిజన్ ఏర్పాటుచేస్తామని సంబంధిత మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. డివిజన్ కార్యాలయాన్ని జిల్లాల విభజన నేపథ్యంలో నర్సీపట్నం తరలించారు. బుధవారం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం విశాఖలో డివిజన్ ఏర్పాటు గురించి ప్రస్తావించగా మంత్రి బదులిస్తూ ఈఎన్‌సీతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. నగరంలో జల వనరుల శాఖకు విలువైన ఆస్తులు ఉన్నాయంటూ వాటి రక్షణ, మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ నిర్వహణ, ప్రోటోకాల్ వ్యవహారాల పర్యవేక్షణకు విశాఖలో డివిజన్ కార్యాలయం ఉండాల్సిన అవసరాన్ని గుర్తించామని మంత్రి పేర్కొన్నారు. కాగా మంత్రి హోదాలో పార్టీ కార్యాలయానికి వచ్చిన మంత్రికి పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జీ సత్కరించారు.

## నేటి నుంచి అప్పన్న చందనోత్సవ టికెట్ల విక్రయం

సింహాలం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి నిజ రూప దర్శనం టికెట్ల విక్రయాన్ని గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్టు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కొమ్ముల సుబ్బారావు ప్రకటించారు. రూ.300, రూ.1000 టికెట్లను గురువారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకూ కొండపై దేవస్థానం పాత పీఆర్‌ఓ కార్యాలయంలో, అదేవిధంగా యూనియన్ బ్యాంక్ సింహాచలం, అక్కయ్యపాలెం, కేజీహెచ్, మహారాణిపేట బ్రాంచీలు, భారతీయ స్టేట్ బ్యాంకు సింహాచలం, బిర్లా జంక్షన్, సాలిగ్రామపురం శాఖల్లో పొందవచ్చునన్నారు.

దేవస్థానం వెబ్‌సైట్‌లో కూడా ఈనెల 29వ తేదీ సాయంత్రం ఆరు గంటల వరకూ అందుబాటులో ఉంటాయన్నారు. ఈనెల 29, 30 తేదీల్లో దర్శనం టికెట్ల విక్రయాలు జరగవన్నారు. ఉచిత దర్శనం కోరుకునే వారికి ప్రత్యేక క్యూ ఏర్పాటుచేసినట్టు ఈఓ ప్రకటించారు.

నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో సత్తా చాటారు. గతంలో కంటే ఈసారి మెరుగైన ఫలితాలు సాధించారు. కొన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు శత శాతం ఉత్తీర్ణత సాధించాయి. చాలామంది 550కి పైగా మార్కులు వచ్చాయి.



ద్రాక్షాయిణి (584) టి. రేష్మ (581) ఢిల్లీశ్వరి (579) ఎస్. జగదీశ్ (581) కె. హరి కోమల (581) పూర్ణిమ (564) శ్రుతి (549)

# సత్తాచాటిన ప్రభుత్వ బడుల విద్యార్థులు

- నియోజకవర్గంలోని పాఠశాలల్లో మెరుగుపడిన ఉత్తీర్ణత
- గతంలో కంటే అధిక శాతం నమోదు
- పదుల సంఖ్యలో 550కి పైగా మార్కులు వచ్చిన విద్యార్థులు



దేవస్థానం స్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయులు



విద్యార్థులను సత్కరించిన పద్మనాభం ఎంపీపీ రాంబాబు

భీమునిపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పరీక్షల్లో భీమిలి మండలానికి 92.03 శాతం ఉత్తీర్ణత వచ్చినట్టు ఎంఈఓ మానేపల్లి శివరాణి తెలిపారు. 2022-23లో 86.92 శాతం, 2023-24లో 91.09 శాతం ఉత్తీర్ణత లభించగా, ఈఏడాది అత్యధికంగా 92.03 శాతం ఉత్తీర్ణత సాధించామని చెప్పారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 1209 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 1014 మంది పాసయ్యారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి 1616 మంది హాజరుకాగా 1586 మంది పాసయ్యారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారు 288 మంది ఉన్నారని వెల్లడించారు. నేరెళ్లవలస రోడ్‌లో వున్న జీవీఎంసీ మునిసిపల్ హైస్కూల్ నుంచి 57 మంది పరీక్షలకు హాజరుకాగా, 39 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో మరిస దుర్గ అత్యధికంగా 579 సాధించింది. బాలికల గురుకుల పాఠశాలలో శత శాతం ఉత్తీర్ణత వచ్చింది. ఈ స్కూల్ నుంచి 85 మంది పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ గుడాల జయప్రకాష్ తెలిపారు. అత్యధికంగా 592 మార్కులతో రెడ్డి భవ్యశ్రీ, 587 మార్కులతో ఒబ్బలరెడ్డి తనూజ, 585 మార్కులతో గురే మహేశ్వరి, మతాల శైలజ టాపర్స్‌గా నిలిచారన్నారు. గొల్లలపాలెంలో వున్న కేజీబీవీ నుంచి 39 మంది హాజరుకాగా 38 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ గంగాకుమారి తెలిపారు. 500 మార్కులు దాటిన వారు 14 మంది ఉండగా, అత్యధికంగా కొక్కిరి మేఘన 570 మార్కులు సాధించింది. ఎం. వేదశ్రీ 565, బి. ప్రవల్లిక 557 మార్కులు పొందారు. భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 58 మంది పరీక్షలకు హాజరుకాగా 44 మంది ఉత్తీర్ణులయ్యారని హెచ్‌ఎం పొన్నగంటి రమణ తెలిపారు. వి.సత్య అలేఖ్య 554, పి.సంజన 531, సీహెచ్ షణ్ముఖ రెడ్డి 529, పి. లావణ్యకు 527 మార్కులు వచ్చాయని ఆయన చెప్పారు. ది సన్ స్కూల్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. 169 మంది పరీక్షలకు హాజరుకాగా అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. పీతల మానసకు 596, వి. జ్యోతి 594, పి. సమీరా 594, వి. రేష్మశ్రీ 593, కె. హర్షవర్ధన్ 592 మార్కులు సాధించారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ శ్రీనివాసరావు, పాఠశాల ప్రెసిడెంట్ లక్ష్మీలావణ్య అభినందించారు.

**భీమిలి రూరల్ మండలంలో..**

**భీమునిపట్నం (రూరల్)** : తాటితూరు నుంచి 78 మంది పరీక్షలకు హాజరు కాగా 58 మంది ఉత్తీర్ణత చెందారని హెచ్‌ఎం డి. శ్రీనివాసరావు చెప్పారు. 500 మార్కులు దాటినవారు 14 మంది ఉండగా, మొత్తం విద్యార్థుల్లో 40 మంది మొదటి డివిజన్‌లో పాసయ్యారని తెలిపారు. కాగితాలపేటకు చెందిన బట్టు రుతిక్‌రెడ్డి 561 మార్కులు, రాంబోతు సంపత్ వినాయక్ 551 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. చిప్పాడ పాఠశాలలో ధరణి 560 మార్కులు, 523 మార్కులతో జీరు అన్నపూర్ణ, 515 మార్కులతో పంచదార్ల మౌనిక వరుస మూడు స్థానాలు పొందారని ఉపాధ్యాయుడు అప్పారావు తెలిపారు. చిట్టివలస జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎం. వర్షిణి 588, జె. వెంకట కీర్తన్ 587, ఎస్. జగదీశ్, కె.హరికోమల 581 మార్కులు సాధించారు.

**ఎండాడలో...**

**ఎండాడ** : జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని ఎండాడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 64 శాతం ఉత్తీర్ణత సాధించింది. 95 మంది పరీక్షలకు హాజరుకాగా 61 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో 33 మంది ప్రథమ శ్రేణి సాధించగా, 15 మంది ద్వితీయ శ్రేణి, 13 మంది తృతీయ శ్రేణిలో నిలిచారు. బలిరెడ్డి పూర్ణిమ 564 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానం సాధించగా, మన్యాల శృతి 549, సిగటపు గణేశ్ 525, ఏడుగురు 500 మార్కులకు పైగా సాధించారు. 34 మంది ఫెయిలయ్యారు. ఉత్తీర్ణత సాధించిన వారిని పాఠశాల హెచ్‌ఎం శైలజా, స్థానిక నాయకులు అభినందించారు.

**కొమ్మాదిలో...**

**కొమ్మాది** : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్టు పాఠశాల హెచ్‌ఎం గొట్టేటి రవి తెలిపారు. 799 మంది పరీక్షలకు హాజరు కాగా 536 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో 22 మంది 550కి పైగా మార్కులు సాధించగా 90 మందికి 500 దాటి మార్కులు వచ్చాయని చెప్పారు.

**సాగర్‌నగర్‌లో...**

**సాగర్‌నగర్** : బీచ్ రోడ్డులో ఉన్న అంధ బాలికల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఉత్తీర్ణత శా తం తగ్గింది. ఏటా ఈ పాఠశాలలో శత శాతం ఉత్తీర్ణత సాధించేవారు. ఈసారి ఆరుగురు విద్యార్థినులు పరీక్ష రాయగా నలుగురు ఫెయిల్ అయ్యారు. ఒకరు పాస్ కాగా మరో బాలిక ఫలితాలు తప్పుగా వచ్చినట్టు తెలిసింది.

**ఆనందపురంలో...**

**ఆనందపురం** : మండల వ్యాప్తంగా 84 శాతం ఉత్తీర్ణత వచ్చినట్టు ఎంఈఓ కనకరాజు తెలిపారు.11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ విద్యాలయం నుంచి 695 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 579 మంది ఉత్తీర్ణులయ్యారు. గిడిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన షిణగం ద్రాక్షాయిని 584 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా గొట్టిపల్లి పాఠశాలకు చెందిన టి. రేష్మ 581 మార్కులతో ద్వితీయ స్థానంలోను, కేజీబీవీకి చెందిన ఎస్. ఢిల్లీశ్వరి 579 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. గిడిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 96 శాతం ఉత్తీర్ణత సాధించి, మండలంలో ప్రథమ స్థానంలో నిలవగా, ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 71 శాతం సాధించి, చివరి స్థానంలో నిలిచింది. ఆనందపురం పాఠశాల నుంచి 230 మంది పరీక్షలకు హాజరు కాగా 167 మంది ఉత్తీర్ణత సాధించారు. బోయిపాలెం నుంచి 74 మందికి 56 మంది, బోని నుంచి 8 మందికి 8, గండిగుండం నుంచి 22 మందికి 18, గిడిజాల నుంచి 79 మందికి 76, గొట్టిపల్లి నుంచి 54 మందికి 47, రామవరం నుంచి 43 మందికి 39, శిర్లపాలెం నుంచి 31 మందికి 29, శొంఠ్యాం నుంచి 58 మందికి 55, తర్లువాడ నుంచి 33 మందికి 30, వెల్లంకి నుంచి 29 మందికి 22, కేజీబీవీ నుంచి 34 మందికి 32 మంది ఉత్తీర్ణులయ్యారు.

**సింహాచలంలో...**

**సింహాచలం** : సింహాచ లం గురుకుల పాఠశాల నుంచి 143 మంది పరీక్ష లకు హాజరు కాగా ప్రథమ శ్రేణిలో 131 మంది, ద్వితీయ శ్రేణిలో 12 మంది ఉత్తీర్ణులయ్యారు. డి. కేశవానిధి 590 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, 588 మార్కులతో ఎస్.రెస్వంత్‌సాయి ద్వితీయ స్థానం దక్కించుకున్నాడు.అడివివరం హైస్కూల్ నుంచి 86 మంది పరీక్షలకు హాజరు కాగా 72 మంది ఉత్తీర్ణత పొందారు. 588 మార్కులతో విష్ణువర్ధన్ సాయి అగ్రస్థానంలో నిలవగా, 574 మా ర్కులతో కడగల కవిత ద్వితీయ స్థానం సాధించింది. సింహాచల దేవస్థానం హైస్కూల్ నుంచి 28 మంది హాజరు కాగా 25 మంది పాసయ్యారు. భారతికి 522, కె. నీలాకు 510 మార్కులు వచ్చాయి.

**పద్మనాభంలో...**

**పద్మనాభం** : మండలానికి 98 శాతం ఉత్తీర్ణత లభించింది. తొమ్మిది ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ నుంచి 471 మంది పరీక్షలకు హాజరు కాగా 462 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మందికి 500కి పైగా మార్కులు వచ్చాయి. బీఆర్ తాళ్లవలస, మద్ది, విజయానందపురం జెడ్పీ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాల శత శాతం ఉత్తీర్ణత సాధించాయి.ప్రైవేటు పాఠశాలల్లో స్రింగ్‌ఫీల్డుకు చెందిన విద్యార్థి పూర్ణతేజశ్రీ 588 మార్కులు, గోస్తనీ విద్యాపీఠ్‌కు చెందిన ఎల్. పర్ణిక 582 మార్కులు పొందారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధిక మార్కులు పొందిన విదార్థులను ఎంపీపీ కె. రాంబాబు ఘనంగా సత్కరించారు.



జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు

## జట్లమ్మ సిరిమానోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

పద్మనాభం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాండ్రంగి జట్లమ్మ అమ్మవారి సిరిమాను ఉత్సవం పోస్టర్‌ను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం భీమిలిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. వచ్చే నెల 3వ తేదీన పండగ చాటింపు ఉంటుంది. 12న తొలేళ్లు, 13న సిరిమాను మహోత్సవం, 14న కనుమ జరగనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. పండగకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని కమిటీ సభ్యులు ఐకమత్యంతో వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గంటా సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కె. రామరాజు, సత్యనారాయణరాజు, రవిబాబు, పిన్నింటి రమణ, మహంతి అప్పలరమణ, కొసర అప్పల నాయుడు, శ్రీనివాసరావు, కృష్ణ పాల్గొన్నారు.

## రఘు కళాశాలలో విద్యార్థిని సస్పెన్షన్

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రఘు ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్ నాగమణిని చెప్పుతో కొట్టిన ఇంజనీరింగ్ విద్యార్థిని శ్రీలక్ష్మిని కళాశాల యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఈమేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంఘటన తరువాత మధురవాడలో ఉంటున్న విద్యార్థిని తల్లిదండ్రులను అధ్యాపకులు కళాశాలకు పిలిపించారు. తమది శ్రీకాకుళం జిల్లా అని, పిల్లల చదువు కోసం మధురవాడలో ఉంటున్నామని విద్యార్థిని తల్లి చెప్పింది. తన కుమార్తె చేసింది తప్పేనని క్షమించమని కోరింది. ఆ సమయంలో అక్కడే ఉన్న శ్రీలక్ష్మి క్షమించమని అడగవద్దని తల్లిపై కూడా చేయి చేసుకున్నట్టు సమాచారం. ఈమేరకు ఆమె మానసిక స్థితి బాగాలేకపోవడంతో కళాశాల నుంచి సస్పెండ్ చేశారు. లెక్చరర్ నాగమణి ఉద్యోగం మానేసి వెళ్లిపోయారన్న ప్రచారంలో వాస్తవం లేదని కళాశాల ప్రతినిధులు తెలిపారు.

## నేటి నుంచి తొలివిడత చందనం అరగదీత



సింహాచలం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి పైపూతగా సమర్పించనున్న తొలివిడత చందనం అరగదీత గురువారం నుంచి ప్రారంభం కానుంది. స్వామివారిపై ఏడాది పొడవునా పన్నెండు మణుగుల (500 కిలోల) చందనం పూతగా సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు చైత్రమాస బహుళ పక్ష ఏకాదశి అనగా ఈనెల 24న తొలి విడత చందనం అరగదీతకు ఆలయ బేడా మండపంలో ప్రత్యేక శిలలను శుభ్రపరిచి, పరిసరాలను పుష్ప మాలికలతో, మామిడి తోరణాలతో, అరటి మొక్కలతో శోభాయమానంగా అలం కరించారు. ఉదయం ప్రభాతారాధనల తరువాత 6.30 గంటలకు అంతరాలయంలో గంధం చెక్కలకు ప్రత్యేక పూజలు చేసి, సంప్రదాయం ప్రకారం ఆలయ ప్రధానార్చకుడు తొలివిడత చందనాన్ని అరగదీయ నున్నారు. చంద నం అరగదీత కారణంగా భక్తులకు ఉద యం 7.30 గంటల తరువాత నుంచి స్వామివారి దర్శనాలు లభిస్తాయని ఆలయ అధికారులు తెలిపారు.

## మే 19 నుంచి సప్లమెంటరీ పరీక్షలు: డీఈవో

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష తప్పిన విద్యార్థులు ఈ నెల 24 నుంచి 30 మధ్య అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించాలని కోరారు. అపరాధ రుసుముతో ఒక సబ్జెక్టుకు రూ.50 వంతున మే 1 నుంచి 18 మధ్య ఏపీ ఆన్‌లైన్‌లో చెల్లించాలని తెలిపారు. ప్రస్తుతం వెలువడిన ఫలితాల్లో మార్కుల రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేయదలచిన విద్యార్థులు సబ్జెక్టుకు రూ.500 వంతున, రీ వెరిఫికేషన్‌కు రూ.వెయ్యి చొప్పున ఈ నెల 24 నుంచి మే 1 మధ్య ఆన్‌లైన్‌లో రుసుము చెల్లించాలని డీఈవో సూచించారు.

## ముగిసిన రైల్వే అంతర్గత పోటీలు

విశాఖపట్నం స్పోర్ట్సు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ నిర్వహించిన వాల్తేరు డివిజన్ అంతర్గత పురుషుల వెయిట్ లిఫ్టింగ్ టోర్నీలో క్యారేజ్ అండ్ వ్యాగన్స్ (సీ అండ్ డబ్ల్యు) జట్టు ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోగా, కమర్షియల్ విభాగం ద్వితీయ స్థానంలో నిలిచింది. రైల్వే వెయిట్ లిఫ్టింగ్ హాల్లో బుధవారం జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి స్పోర్ట్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఉష ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## టెన్త్‌లో 89.14% పాస్

... 1వ పేజీ తరువాయి

ద్వితీయశ్రేణి, 1,147 మంది తృతీయ శ్రేణిలో పాసయ్యారు.

**మెరుగైన స్థానం**

జిల్లాల విభజన తరువాత 2023లో 82.68 శాతంతో రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలవగా, 2024లో 91.15 శాతానికి ఉత్తీర్ణత పెరిగినా ఎనిమిదో స్థానానికి దిగజారింది. అయితే గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత ఫలితాల్లో ఉత్తీర్ణత తగ్గినా 2023 మాదిరిగానే మూడో స్థానం సాధించింది.

**టాప్ 20లో నలుగురు విశాఖ బాలికలు**

600 మార్కులకు అత్యధికంగా అంటే 599, 598 మార్కులు సాధించిన 20 మందిలో నలుగురు విశాఖకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ఆ నలుగురూ బాలికలే కావడం విశేషం. ఎంవీపీ కాలనీలోని భాష్యం పాఠశాలలో చదివే ఆళ్ల లలిత, పెందుర్తి నారాయణ స్కూలు విద్యార్థిని నారాయణశెట్టి సాయి తన్విలు 599 మార్కులు తెచ్చుకున్నారు. బక్కన్నపాలెం శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని బొడ్డు హృదయ శాంతి, పెందుర్తి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని అబ్దుల్ సమీర భాను 598 మార్కులు సాధించారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో 593 మార్కులతో వేపగుంట బాలిక టాప్**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మార్కుల సాధనలో ప్రతిభ చూపారు. వేపగుంట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇండిగ వేద 593 మార్కులతో జిల్లాలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో టాపర్‌గా నిలిచింది. భీమిలి ఏపీ రెసిడెన్సియల్ బాలిక రెడ్డి భవ్యశ్రీ 592, నరవ జడ్పీ పాఠశాల బాలిక రెడ్డి సౌజన్య, నగరంలోని జ్ఞానానికేతన్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థి డబ్బీరు సాయిచరణ్ 592 మార్కులు సాధించారు.

## ఏపీ రెసిడెన్సియల్ పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత

... 1వ పేజీ తరువాయి

తరువాత డీఈవో ఎస్.ప్రేమ్‌కుమార్, ఇతర అధికారులు కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్తీర్ణతకు పక్కాగా ప్రణాళిక అమలుచేయడంతో మంచి ఫలితాలు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలలో బోధన అందించాలని సూచించారు. అనంతరం విద్యాశాఖాధికారులు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌ను కలిసినప్పుడు ఆయన అభినందించారు.

## రైల్వేస్టేషన్ పునర్నిర్మాణంపై నీలినీడలు

... 1వ పేజీ తరువాయి

ఒక కాంట్రాక్టర్ నుంచి ముంబైలో భారీ లంచం తీసుకుంటూ సీబీఐకి దొరికిపోయిన సంగతి తెలిసిందే. దాంతో రైల్వే అధికారులు కాంట్రాక్టర్ల విషయంలో అంటీ ముట్టనట్టుగా ఉంటున్నారు. ఓ వైపు రూ.456 కోట్ల భారీ బడ్జెట్. మరో వైపు ఏమైనా ఆశిస్తే సీబీఐకి పట్టించేస్తారేమోననే భయం. ఈ ఊగిసలాట, అనుమానాలతో కాంట్రాక్టర్‌పై పనుల ప్రారంభానికి ఒత్తిడి తేవడం లేదనే వాదన కూడా వినిపిస్తోంది. తూర్పు కోస్తా రైల్వే జోన్ అధికారులు విశాఖపట్నంపై ఎప్పటిలాగే సవతి ప్రేమ చూపిస్తూ పనులు ప్రారంభించకపోయినా సంబంధం లేనట్టుగా ఉంటున్నారు.

**ఎన్నో ప్రతిపాదనలు**

రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం పూర్తయితే రెండు కొత్త ప్లాట్‌ఫారాలతో పాటు లోపల 32 ఎస్కలేటర్లు, 20 లిఫ్టులు, బయట వాహనాల పార్కింగ్ కోసం మల్టీ లెవెల్ కారు పార్కింగ్ భవనం వంటివి వస్తాయి. అన్ని తరగతుల ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి అవసరమైన వసతులు, పరిశుభ్రతతో కూడిన ఫుడ్ స్టాళ్లు, పేయింగ్ రెస్టరూమ్‌లు, ఇలా అనేక సౌకర్యాలు రానున్నాయి. వాస్తవానికి 2025 చివరికి ఈ ప్రాజెక్టు పూర్తికావాలి. ఇంకో ఎనిమిది నెలలు మాత్రమే వ్యవధి ఉంది. ఇప్పటికిప్పుడు పనులు ప్రారంభించినా పూర్తి కావడానికి కనీసం రెండేళ్లు పడుతుంది. విశాఖపట్నం ఎంపీతో పాటు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ కూడా అయిన పక్క జిల్లా ఎంపీ సీఎం రమేశ్ కూడా దృష్టిపెడితే వెంటనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## అప్పన్నను దర్శించుకున్న నంద్యాల కలెక్టర్ రాజకుమారి



సింహాచలం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామిని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆమెకు దేవాలయ పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న ఆమె గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, అధికారులు శేషవస్త్రాన్ని, ప్రసాదాలను అందజేశారు.

## నేటి నుంచి శ్రీలక్ష్మీదేవి అమ్మవారి జాతర

కొమ్మాది, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మధురవాడలోని స్వతంత్రనగర్‌లో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీదేవి అమ్మవారి జాతర గురువారం నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. ఈమేరకు బుధవారం ముహూర్తపు రాట వేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు వాసుపిల్లి బండియ్య, ప్రధాన కార్యదర్శి బాలు పాత్రో, కోశాధికారి కోత్తాల శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి జాతర జరిగే మూడు రోజులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్పార్చనలు, కుంకుమార్చనలు, గాయత్రీ హోమం జరుగుతాయన్నారు. చివరి రోజు అమ్మవారి ఉత్సవమూర్తి ఊరేగింపు ఉంటుందన్నారు.

## కుసులువాడలో ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

ఆనందపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుసులువాడలో అయ్యప్ప ఇన్‌ఫ్రా ప్రోడక్ట్ కంపెనీ ఎండీ కొత్తపల్లి పాండురంగ రాజు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మీ శివాజీ బుధవారం ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి కంపెనీ రూ7.67 లక్షలతో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి వత్సవాయి. రవివర్మ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, నాయకులు వత్సవాయి శ్రీనివాసరాజు, వత్సవాయి. కృష్ణమూర్తి రాజు, గొట్టుముక్కల రామ సత్య వర్మ, వత్సవాయి కృష్ణ, శంకాన లక్ష్మణ రావు, పిల్ల జట్లయ్య పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

భీమునిపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 11 కేవీ వెల్లంకి రూరల్ ఫీడర్, 11 కేవీ వేములవలస పరిశ్రమల ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకూ విద్యుత్ సరఫరా ఉండదని విశాఖ జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 4వ వార్డులో జేవీ అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు పరిసర ప్రాంతాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రుషికొండ బీచ్‌పై వీడని నిర్లక్ష్యం

... 1వ పేజీ తరువాయి

పోతున్నారు. ఇక్కడ పర్యాటకులు స్నానాలు చేసేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత బీచ్ నిర్వాహకులపై ఉంది. కానీ ఇక్కడ చెత్త చూసి ఎవరూ స్నానానికి దిగడం లేదు. అలాగే సందర్శకులు కొందరు ఇటీవల స్వల్పగాయాలకు గురైతే ప్రథమ చికిత్స కోసం అక్కడ విచారించారు. ఎటువంటి ముందులు అందుబాటులో లేకపోవడంతో గీతం మెడికల్ కాలేజీకి వెళ్లి చికిత్స తీసుకున్నారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ తరువాత జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రెండుసార్లు బీచ్‌కు వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేసి, పలు సూచనలు చేశారు. అయితే ఎందుకనో అక్కడి సిబ్బంది అధికారులకు సహకరించడం లేదనే అనుమానాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ మరోసారి అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ఎవరు ఏ బాధ్యతలు నిర్వహిస్తున్నారో తెలుసుకొని తగిన సూచనలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీచ్ బాధ్యతలు వేరొకరికి అప్పగించకుండా స్వయంగా కలెక్టరే తరచూ రుషికొండ బీచ్‌ను సందర్శించాల్సి ఉంది.

## అప్పన్న హుండీల ఆదాయం రూ.1.81 కోట్లు



హుండీల ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

సింహాచలం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల ద్వారా సుమారు రూ.1.81 కోట్ల ఆదాయం సమకూరింది. దేవస్థానం ఈఓ కె. సుబ్బారావు సారథ్యంలో దేవదాయ శాఖ ప్రత్యేక అధికారులు శ్రీధర్, సురేశ్ పర్యవేక్షణలో సింహగిరిపై పరకామణి కేంద్రంలో హుండీల లెక్కింపు బుధవారం చేపట్టారు. గత 28 రోజులకు గాను సరాసరిన రోజుకు రూ.6,47,900 ఆదాయం వచ్చింది. నగదు రూపంలో రూ.1,81,41,219 లభించగా 145 గ్రాముల బంగారం, 11.25 కిలోల రజితం ఆభరణాల రూపంలో సమకూరింది. అలాగే యూఏఈకి చెందిన 10 ధీరమ్స్, ఒమన్‌కు చెందిన 210 బైసాలు, ఇంగ్లాండ్‌కు చెందిన 10 పౌండ్లు, అమెరికాకు చెందిన 23 డాలర్లు, ఖతర్‌కు చెందిన 23 రియాలు, కువైట్‌కు చెందిన 10 దినారులు, సింగపూర్, మలేషియా, ఇతర దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ కూడా స్వామివారి ఖజానాకు హుండీల ద్వారా లభించింది. ఈ కార్యక్రమంలో దేవస్థానానికి చెందిన పలు విభాగా ల ఏఈఓలు, పర్యవేక్షణాధికారులు, శ్రీహరి సేవా సిబ్బంది, ఎస్‌వీఎల్ఎన్ వాకర్స్ క్లబ్‌కు చెందిన సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖలో ఈఎస్ఐ మెడికల్ కళాశాల

... 1వ పేజీ తరువాయి

దత్తాత్రేయ ప్రకటించారు. కానీ ఎందుకనో మెడికల్ కాలేజీ ప్రతిపాదన పక్కన పడింది. భూ వివాదం వల్ల ఆస్పత్రి పనులు కూడా ప్రారంభం కాలేదు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా ఈఎస్ఐసీ ఆస్పత్రి నిర్మాణంపై పెద్దగా దృష్టి పెట్టలేదు. అడిగినంత భూమీ ఇవ్వలేదు. ఎట్టకేలకు బీజేపీ నాయకులే ఢిల్లీలో మాట్లాడి 2023 ఏప్రిల్ 10న పనులు ప్రారంభింపజేశారు. దీనికి పూర్తి నిధులు మంజూరుచేసి, నిర్మాణ బాధ్యతలను సెంట్రల్ పబ్లిక్ వర్క్సు విభాగానికి అప్పగించారు. తొలి దశలో 350 పడకల ఆస్పత్రి, రెండో దశలో 50 పడకలతో సూపర్ స్పెషాల్టీ బ్లాక్ నిర్మించనున్నారు. 2025 అక్టోబరు నాటికి మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే పనులు అనుకున్నంత వేగంగా జరగడం లేదు. దీనిపై సరైన సమీక్షలు జరగకపోవడం వల్ల నత్తనడకన సాగుతున్నాయి.

**భూమి ఎక్కడ ఇస్తారో...?**

కేంద్రం మెడికల్ కళాశాల ప్రకటించినా రాష్ట్ర ప్రభుత్వమే భూమి కేటాయించాలి. షీలానగర్‌లోనే కొత్త ఆస్పత్రి పక్కన భూమి కేటాయిస్తే అనువుగా ఉంటుంది. దూరంగా ఎక్కడ కేటాయించినా ఇబ్బందులు తప్పవు. ఇప్పుడు ఇబ్బడి ముబ్బడిగా ఎక్కడికక్కడే మెడికల్ కాలేజీలు వచ్చినందున, దీనిని కూడా సద్వినియోగం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూమి కేటాయించాల్సి ఉంది. వేలాది ఎకరాలను పరిశ్రమలకు కేటాయిస్తున్న నేపథ్యంలో వాటిలో పనిచేసే కార్మికులకు మెడికల్ కళాశాల కూడా అంతే అవసరమనే విషయం గుర్తించాల్సి ఉంది.

## పది పరీక్షల్లో భాష్యం విజయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం విద్యా సంస్థల ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఆంజనేయులు

ఎంవీపీ కాలనీ,ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో భాష్యం విద్యా సంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారని ఆ సంస్థ ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి జీవీ ఆంజనేయులు తెలిపారు. ఎంవీపీ కాలనీలోని పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంవీపీ బ్రాంచిలో 113 మంది విద్యార్థులు హాజరై, నూరు శాతం విజయం సాధించారని తెలిపారు. తమ సంస్థ నుంచి రాష్ట్ర స్థాయిలో కాకినాడకు చెందిన స్నేహాంజలి 600 మార్కులు తెచ్చుకుని ఎస్ఎస్‌సీ బోర్డు చరిత్రలో రికార్డు సృష్టించిందని తెలిపారు. ఎంవీపీ క్యాంపస్ నుంచి 599 మార్కులతో ఆళ్ల లిఖిత, 592 మార్కులతో బద్వేటి కౌశిక్ రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచారని తెలిపారు.587 మార్కులతో తోట నిఖిల్ ఉండగా, 550 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు, 500కు పైగా సాధించిన వారు 68 మంది, లెక్కల్లో నూటికి నూరు సాధించిన వారు పది మంది, 90కి పైగా సాధించిన వారు 52 మంది, సైన్స్‌లో నూటికి నూరు ఒకరు సాధించగా, 90కి పైగా మార్కులు తెచ్చుకున్నవారు 61 మంది ఉన్నారని తెలిపారు.తొమ్మిది మంది సాంఘిక శాస్త్రం, నలుగురు తెలుగులో నూటికి నూరు మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ అభినందించారన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు విద్యా సంస్థల సీఈవో ఎం.సత్యం, జోనల్ ఇన్‌ఛార్జి జీవీ ఆంజనేయులు అభినందించారు. పాఠశాల ఆవరణలో తీన్‌మార్‌తో సంబరాలు చేసుకున్నారు.

## రాజీవ్‌నగర్‌లో విద్యుత్ ఇబ్బందులు

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పాత డెయిరీఫారానికి సమీపంలోగల రాజీవ్ నగర్‌లో విద్యుత్ సరఫరా సరిగా లేక ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే వేసవి కాలం కావడం, ఎండలు మండిపోతుండడం, విద్యుత్ సరఫరా ఎప్పటికప్పుడు నిలిచిపోతుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొన్నిసార్లు లోవోల్టేజీ, మరికొన్నిసార్లు హైవోల్టేజీతో నష్టపోతున్నామని వాపోయారు. అధికారులు వెంటనే తమ ఇబ్బందులను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సచివాలయం ఆవరణలో చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): 'స్వచ్ఛతకు దూరంగా శ్రీకృష్ణాపురం సచివాలయం' శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. జోన్-2 ఏఎంహెచ్‌ఓ కిషోర్ సిబ్బందితో వెళ్లి అక్కడ పరిసరాలను చూసి అవాక్కయ్యారు. కార్యాలయం ముందు ఇలా చెత్త ఉంచుకుని ప్రజలకు స్వచ్ఛత గురించి ఎలా చైతన్యపరచగలమని సిబ్బందిని ప్రశ్నించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు ఆదేశాలతో సిబ్బంది అక్కడ ఉన్న చెత్తను తొలగించారు. సచివాలయం ప్రాంతంలో పరిస్థితి మెరుగవడంతో బుధవారం వివిధ పనులపై వచ్చిన వారు ఇన్నాళ్లకు ఆంధ్రజ్యోతి ధర్మాన పరిశుభ్రంగా కనిపించిందని వ్యాఖ్యానించారు.

## 'సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి'



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మే నెల 10, 11 తేదీల్లో మురళీనగర్‌లో జరగనున్న సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని విశాఖ తూర్పు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె. రెహమాన్ కోరారు. బుధవారం ఆరిలోవ అంబేడ్కర్ జంక్షనులో గోడపత్రికను ఇతర నాయకులతో కలిసి ఆవిష్కరించారు. నగరం చుట్టుపక్కల ఉన్న విలువైన ప్రభుత్వ భూములను కాపాడడానికి సీపీఐ అనేక ఉద్యమాలు చేసిందన్నారు. సింహాచలం పంచగ్రామాల భూసమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆరిలోవలో వైద్యులను నియమించి రోగులకు మందులు ఇవ్వాలని, నగరంలో ఉన్న పరిశ్రమలలో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. మద్దిలపాలెం నుంచి హనుమంతవాక జంక్షను, గాజువాక, సత్యంజంక్షను కారు షెడ్డు నుంచి కొమ్మాది వరకు ఫ్లై ఓవర్లు వేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలన్నారు. జిల్లా సమితి సభ్యురాలు దేవుడమ్మ, ఆరిలోవ ఏరియా కార్యదర్శి లక్ష్మణరావు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాచుబాబు. కె.సందీప్, పుష్పలత, డి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సినిమా గైడ్

- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి :** జగదాంబ, శరత్, కామేశ్వరి, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2 :** సంగం, శ్రీలీలామహల్, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **గుడ్, బ్యాడ్, అగ్లీ :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, మోహిని (గాజువాక)
- **జాక్ :** రమాదేవి
- **కోర్ట్ :** వెంకటేశ్వర

## రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 10, వంకాయలు (తెలుపు) 15, వంకాయలు (నలుపు) 15, బెండకాయలు 22, పచ్చిమిర్చి 25, కాకరకాయలు 30, బీరకాయలు 32, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 22, క్యాబేజి 16, క్యారెట్ 32 దొండకాయలు 18, బంగాళ దుంపలు 18, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 32, అల్లం (పాతది)44, బరబాటి 22, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్ధచిక్కుడు 50, దోస కాయ 22, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 22, కాప్సికమ్ 40, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడదుంపలు 36, కంద 74, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 28, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్‌కోల్ 34, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 18, మామిడి అల్లం 48, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

| కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో) | |
|---|---|
| విశాఖపట్నం | 425 |
| విజయనగరం | 429 |
| శ్రీకాకుళం | 429 |

| చికెన్ ధరలు | |
|---|---|
| బ్యాగ్ | |
| రైతు ధర | 100 |
| లైవ్ ధర | 120 |
| విత్ స్కిన్ | 210 |
| స్కిన్‌లెస్ | 220 |




బీచ్ రోడ్డులో జరిగిన రాలీలో పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జనసేన నాయకులు



సింహాచలంలో విశ్వహిందూ పరిషత్ మఠ్ మందిర్ విభాగం టోలి పూడిపెద్ది శర్మ ఆధ్వర్యంలో జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు, స్థానికులు

# ఉగ్రవాద చర్య అమానుషం: ఎమ్మెల్యే వంశీకృష్ణ

బీచ్ రోడ్డు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో విశాఖ వాసి చంద్రమౌళి మృతి చెందడం చాలా బాధాకరమని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆర్కేబీచ్ రోడ్డు వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించాలని ఇది హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా సోదరభావంతో కలిసి మెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో మారణ హోమం సృష్టించాలనుకోవడం అవివేకమని ఆందోళన చెందారు. అమాయకులైన ప్రజలపై దాడులు చేయడం బాధాకరమని చెప్పారు. కశ్మీర్‌లో ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. దేశ సమగ్రత శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజాస్వామ్యహితంగా ఎదుర్కొందామని ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలియజేశారు. అనంతరం ఆర్కే. బీచ్ కాళీకామాత దేవాలయం నుంచి వైఎంసీఏ కూడలి వరకు పెద్దఎత్తున జనసేన నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, వీర మహిళలు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

**పెదవాల్తేరు :** జమ్ము కశ్మీర్‌లోని పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన విశాఖకు చెందిన చంద్రమౌళి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# 26 నుంచి ఏయూ శతాబ్ది ఉత్సవాలు : వీసీ

వెంకోజీపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఏయూ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అధికారులు సిద్ధమయ్యారని ఉపకులపతి ఆచార్య జీ.పి.రాజశేఖర్ వెల్లడించారు. బుధవారం అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న ఉత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 6 గంటలకు ఆర్కేబీచ్ నుంచి ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు వాకథాన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కలెక్టర్ దీన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం 9 గంటలకు పరిపాలన భవనం వద్ద ఉత్సవాలకు సంబంధించిన బెలూన్‌ను నగర పోలీసు కమిషనర్ బాగ్చి ఎగురవేస్తారన్నారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ప్రధాన వేడుక ప్రారంభమవుతుందన్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఐఐటీ పాలకడ్ డైరెక్టర్ ఆచార్య ఎ.శేషాద్రి శేఖర్ అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. అకడమిక్ విభాగాన్ని బలోపేతం చేయడం, మౌలిక వసతులను పెంపొందించడం,ఔట్రీచ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. వర్సిటీలో నూతన భవనాలు, సెంట్రల్ ల్యాబ్ ఫెసిలిటీ వంటివి, పూర్వ విద్యార్థుల సంఘం, ప్రభుత్వరంగ సంస్థల సీఎస్ఆర్ నిధులతో విభిన్న అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఐకానిక్ టవర్‌ను నిర్మించాలని ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్టు చెప్పారు. త్వరలో విభిన్న కార్యక్రమాలతో కూడిన సవివర నివేదికను అందిస్తామని తెలిపారు.రెక్టార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ రాజశేఖర్

## 'యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి'

వెంకోజీపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న పోటీకి అనుగుణంగా యువత బహుళ నైపుణ్యాలతో రాణించాల్సిన అవసరం ఉందని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ అన్నారు. ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని సాగరిక కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన ఫెస్ట్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఏయూ సిబ్ విద్యార్థులు తమ జ్ఞానాన్ని విశ్వవిద్యాలయానికి వినియోగించాలని సూచించారు. ఏయూలో విభిన్న అంశాలపై ప్రాజెక్టు వర్క్ చేయాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో పుస్తక జ్ఞానం ఒక్కటే సరిపోదన్నారు. నేడు ప్రతి శాస్త్రంతో సాంకేతికత, ఏఐ, ఎంఎల్ వంటివి అనుసంధానం అవుతున్నాయని, అదేవిధంగా బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో కూడా వీటి ప్రాముఖ్యత ఉందన్నారు. బిజినెస్ ఇంజనీరింగ్ వంటి అంశాలు గణితంలో అనుసంధానమై ఉంటాయని, విద్యార్థులు ఆధునిక పోకడలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. ఏయూ సిబ్‌లో విభిన్న దేశాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తున్నారని, తద్వారా భారతీయ విద్యార్థులకు విభిన్న సంస్కృతులను పరిచయం చేసుకోవడం, తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు మాట్లాడుతూ విద్యార్థులకు విదేశాల్లో సైతం ఇంటర్న్ షిప్ అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ 26 దేశాల విద్యార్థులు తమ వద్ద విద్య అభ్యసిస్తున్నారని అన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య జాలాది రవి, ఏయూ సిబ్ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



ఉత్సవంలో అధ్యాపకులు, విద్యార్థులు

## ఘనంగా రామకోటి ఆశ్రమం వార్షికోత్సవం

పద్మనాభం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మద్ది గ్రామంలో రామకోటి ఆశ్రమం తొమ్మిదో వార్షికోత్సవం, దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పరమ శివునికి అభిషేకాలు, స్వయంభూవుగా వెలిసిన దుర్గాదేవికి కుంకుమార్చనలు చేశారు.ఈ సందర్భంగా అఖిలాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు పరమాత్మ నందగిరి స్వామి మాట్లాడుతూ ప్రతి మనిషి ఆధ్యాత్మిక విలువతో ఉన్నతమైన జీవనాన్ని అవలంబించాలన్నారు. తమ వృత్తి ధర్మం,కుటుంబ ధర్మం,సమాజ ధర్మం పాటిస్తూ భగవంతుడి పట్ల నిత్యం ఆరాధనాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం నిర్వాహకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సాధువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బంగారునాయుడు, అర్చకులు నరసింహమూర్తి శర్మ, తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమ వార్షికోత్సవంలో పాల్గొన్న స్వామీజీలు

# చందకలో దళిత సంఘాల ఆందోళన

ఆనందపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : భూమి అమ్ముతానని నమ్మబలికి తన నుంచి డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని విశాఖకు చెందిన దళిత మహిళ కుంచంగి లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవా రం ఆమె చందక గ్రామంలో తనకు అమ్మజూపిన స్థలం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సర్వే నెంబరు 67/11లో 30 సెంట్లు భూమిని ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల అప్పలనాయుడు తనకు అమ్ముతానని చెప్పి రూ. 97 లక్షల అడ్వాన్స్‌గా తీసుకున్నారని, ఐదేళ్లుగా రిజిస్ట్రేషన్ చేయకుండా రౌడీలతో బెదిరిస్తున్నా రని ఆరోపించారు. తన భర్త రిటైర్‌మెంట్ సొమ్ముతో ఆ భూమిని కొనుగోలు చేశామన్నారు. భూమి కొనుగోలులో మోసపోవడంతో తన భర్త, కుమారుడు మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్, సీపీ ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తరాంధ్ర దళిత సంఘాల నాయకుడు బాగం గోపాలరావు మాట్లాడుతూ లక్ష్మికి న్యాయం చేయకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## పదో తరగతి ఫలితాల్లో శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): శ్రీ కృష్ణాపురంలోని అంబేడ్కర్ గురుకులంలో పదోతరగతిలో ఈ ఏడాది 58 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారిలో 40 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ రత్నవల్లి తెలిపారు. తోటగరువు హైస్కూలులో 355 మందిలో 219 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయిని గరిమెళ్ల దుర్గాభవాని తెలిపారు.

## డీఐఈవోగా మజ్జి ఆదినారాయణ

మద్దిలపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిగా మజ్జి ఆదినారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా డెంకాడ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆదినారాయణ అక్కడ ఆర్ఐవోగానూ పనిచేశారు. పదోన్నతిపై ఆయన్ను విశాఖ జిల్లా ఇంటర్ విద్య అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఇక్కడ పనిచేసిన బి.రాధను అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. ఉదయం బాధ్యతలు స్వీకరించిన ఆదినారాయణకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదినారాయణను రాజమహేంద్రవరంలో ఉన్న జోన్-1 ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్జేడీ)గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ బాధ్యతలు తీసుకున్న అనంతరం రాజమహేంద్రవరంలో ఆర్జేడీ బాధ్యతలు కూడా స్వీకరించారు.



ఆదినారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది



బాధితులకు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యానికి గురై, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను బాధితులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు బుధవారం ఆయన కార్యాలయంలో అందించారు. తోటగరువు గ్రామానికి చెందిన చెరుకూరి కుమారికి రూ.81,245, ఎండవ స్వర్ణకుమారికి రూ.40,000 మంజూరయ్యాయి. వారు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.

## 'మద్యం కేసులో జగన్ పేరు చేర్చేందుకు కుట్ర'

మద్దిలపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మద్యం కేసులో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరును చేర్చేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపించారు. మద్దిలపాలెం వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రభుత్వ రంగంలో మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పారు. ప్రైవేటు రంగంలో లంచాలు వస్తాయా? ప్రభుత్వ రంగంలో లంచాలు వస్తాయా? అని ప్రశ్నించారు. జగన్ హయంలో ఒక్క బెల్ట్‌షాప్ కూడా కనిపించలేదన్నారు. లిక్కర్ స్కాం జరిగింది చంద్రబాబు పాలనలోనేనని ఆరోపించారు. టీడీపీ నేతల కనుసన్నల్లోనే మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సీసాలపై ఉన్న ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువకు విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రూ.వేల కోట్లు కూటమి నేతల జేబుల్లోకి వెళ్తున్నాయని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు.

## 27న గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ సదస్సు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏపీ గ్రంథాలయ పునర్వికాస ప్రతినిధులు

సిరిపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ సదస్సును ఈ నెల 27న విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు ఏపీ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక విశాఖ ప్రతినిధులు తెలిపారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ప్రముఖ కథా రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదిక విశాఖ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలను సరైన పద్ధతుల్లో వినియోగించుకోకపోవడంతో దౌర్భాగ్యస్థితిలో ఉన్నాయన్నారు. విశాఖలోని అతిపెద్ద గ్రంథాలయం స్థలం ఉన్నప్పటికీ చిన్నపాటి ప్లాట్‌లో నడుపుతున్న స్థితి దారుణమన్నారు. గాంధీ సెంటర్ అధ్యక్షుడు డా.కేవీఎస్ మూర్తి, సహృదయ సాహితీ ప్రధాన కార్యదర్శి సీహెచ్.సూర్యనారాయణ, విశాఖ రచయితల సంఘం అధ్యక్షుడు ఆడపా రామకృష్ణ, ఎన్.అప్పారావు, గండికోట విశ్వనాథం, పీవీఎల్ ప్రసాద్, హరివెంకటరమణ, సింహాద్రి అప్పడు, విశాలాంధ్ర మేనేజర్ రాజు, రాంప్రభు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం



రంగనాథన్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న చీఫ్ లైబ్రేరియన్, సిబ్బంది

వెంకోజీపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఏయూ వి.ఎస్.కృష్ణ లైబ్రరీలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్.ఆర్.రంగనాథన్ విగ్రహానికి చీఫ్ లైబ్రేరియన్ ఆచార్య పి.వెంకటేశ్వరులు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుషికొండ బీచ్ నిర్వహణలో నిర్లక్ష్యం

సాగర్‌నగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : రుషికొండ బీచ్‌ను బీజేపీ జిల్లా మాజీ అధ్య క్షుడు మేడపాటి రవీంద్రబుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరు లతో మాట్లాడుతూ బీచ్‌లో గుట్ట గుట్టలుగా చెత్త ఉందని, కేంద్రం టూరిజం అభివృద్ధికి రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ తీసుకువస్తే నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు.

## పాండ్రంగి డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మృతి

పద్మనాభం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పాండ్రంగి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ ఆర్ఎస్‌సీఎల్ సన్యాసిరాజు (దేవుడుబాబు) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. భీమిలి మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సింహరాజుకు వరుసకు సోదరుడయిన ఆయన మొదట టీడీపీలో ఉండి తన భార్యను 2001లో సర్పంచ్‌గా గెలిపించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేతో మనస్పర్థలు రావడంతో కాంగ్రెస్‌లోను, వైసీపీలోను కొనసాగారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.



## వేతన బకాయిలు చెల్లించాలి : సీపీఎం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు మూర్తి

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి కూలీలకు గత ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని సీపీఎం నాయకుడు ఆర్ఎస్ఎన్ మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నాగమయ్యపాలెంలో ఉపాధి పనులు జరిగిన ప్రాంతంలో విరామ సమయంలో కూలీ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీలకు రోజుకు రూ. 600 చొప్పున చెల్లించాలని, ఏడాదిలో పని దినాలను 200 రోజులుగా పెంచాలని, పనిచేస్తున్న ప్రదేశంలో తాగునీరు, టెంట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు కె. నాగరాణి, సీఐటీయూ అధ్యక్షుడు ఎస్. అప్పలనాయుడు, నగిరెడ్ల వెంకయ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కుర్రకారు... బైక్‌లతో బేజారు

- బీచ్ రోడ్డులో తరచూ ప్రమాదాలు

- పార్కింగ్‌తో అవస్థలు

బీచ్ రోడ్డు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కుర్రోళ్ల రహదారి ప్రమాదాలతో దుర్మరణం పాలవుతూ కన్నవాళ్లకు కన్నీళ్లు మిగులుస్తున్నారు. వీటిల్లో ఎక్కువ ప్రమాదాలకు తొందరపాటే ప్రధాన కారణం. నిర్లక్ష్యంగా బీచ్ రోడ్లపై బైక్‌లతో పరుగులు తీసి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నారు.

### బీచ్ రోడ్లలో మరీ ఘోరం

బీచ్ రోడ్డులో రాత్రి పది గంటల తరువాత ఖరీదైన బైక్‌లపై చెవులు మోతెక్కేలా కొందరు కుర్రాళ్లు పరుగులు తీస్తున్నారు. వీళ్ల కారణంగా ఆ రోడ్లపై నడిచేవాళ్లు బెంబేలెత్తుతున్నారు. ఆకతాయి కుర్రాళ్ల తీరుతో వాహన చోదకులకు, పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్ల ప్రమాద తీవ్రత ఉన్నా పోలీసుల పర్యవేక్షణ అంతంతమాత్రంగా ఉంది. నాలుగు మాసాల కిందట బీచ్ రోడ్డులో ప్రత్యేక డ్రైవ్ పెట్టి 33 ఖరీదైన బైక్‌లను పట్టుకున్నారు. తరువాత ఆ ప్రయత్నాలు జరగలేదు. మందు బాబులు కూడా రాత్రిపూట వీరంగం సృష్టిస్తున్నారు.

### పోలీసులేరి?

దాదాపు 4 లక్షల వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి. వీటిని కట్టడి చేయడానికి ఉన్న పోలీసులు కేవలం 50 మందే మాత్రమే. నగరంలో ఇన్‌స్పెక్టర్లతో సహా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం లేదు. ఇందులో నియంత్రణకంటే జరిమానా వేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు.

### ఈ సూచనలు తప్పనిసరి

అత్యధిక ప్రమాదాలకు కింద అంశాలు కారణంగా నిలుస్తున్నాయి. ఎవరికి వారు వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తే ప్రమాదాల సంఖ్య తగ్గించినవాళ్లవుతాం.

- మలుపుల్లో దీర్ఘంగా వాహనాలను తిప్పడం
ఫుట్‌పాత్‌లు లేని నాలుగు లైన్ల
రోడ్లలో పాదచారులు కుడివైపు నడవకపోవడం.
- టీ జంక్షన్ల వద్ద వాహనాలు వేగంగా నడపడం
- జీబ్రా క్రాసింగ్‌ల వద్ద నెమ్మదిగా వాహనాలను నడపకపోవడం
- వాహనాల మధ్య నిర్దేశిత దూరం పాటించకపోవడం
- ఎడమవైపు నుంచి ఓవర్ టేక్ చేయడం
- పరిమితికి మించిన వేగంతో బైక్‌లను నడపడం

## అప్పన్న హుండీ ఆదాయం రూ.1.81 కోట్లు



కానుకలు లెక్కిస్తున్న దృశ్యం

సింహాచలం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామికి భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల ద్వారా సుమారు రూ.1.81 కోట్ల ఆదాయం సమకూరింది. దేవస్థానం ఈఓ కె. సుబ్బారావు సారథ్యంలో దేవదాయ శాఖ ప్రత్యేక అధికారులు శ్రీధర్, సురేశ్ పర్యవేక్షణలో సింహగిరిపై పరకామణి కేంద్రంలో హుండీల లెక్కింపు బుధవారం చేపట్టారు. గత 28 రోజులకు గాను సరాసరిన రోజుకు రూ.6,47,900 ఆదాయం వచ్చింది. నగదు రూపంలో రూ.1,81,41,219 లభించగా 145 గ్రాముల బంగారం, 11.25 కిలోల రజితం ఆభరణాల రూపంలో సమకూరింది. అలాగే యూఏఈకి చెందిన 10 ధీరమ్స్, ఒమన్‌కు చెందిన 210 భైసాలు, ఇంగ్లాండ్‌కు చెందిన 10 పౌండ్లు, అమెరికాకు చెందిన 23 డాలర్లు, ఖతర్‌కు చెందిన 23 రియాలు, కువైట్‌కు చెందిన 10 దినారులు, సింగపూర్, మలేషియా, ఇతర దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ కూడా స్వామివారి ఖజానాకు హుండీల ద్వారా లభించింది. ఈ కార్యక్రమంలో దేవస్థానానికి చెందిన పలు విభాగా ల ఏఈఓలు, పర్యవేక్షణాధికారులు, శ్రీహరి సేవా సిబ్బంది, ఎస్‌వీఎల్ఎన్ వాకర్స్ క్లబ్‌కు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27న కూటమి నాయకులకు అభినందన సభ

మర్రిపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర రజక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 27న జాతీయ రహదారి సమీపంలో కూటమి నాయకులకు అభినందన సభ నిర్వహించనున్నట్లు 53వ వార్డు టీడీపీ నాయకుడు పట్నాల బండబాబు తెలిపారు. రజకుల సమస్యలు పరిష్కరిస్తారనే నమ్మకంతో ఉన్నామన్నారు. అభినందన సభను విజయవంతం చేయాలని కోరుతూ రజక కుటుంబాల ఇళ్లకువెళ్లి ఆహ్వానించారు.

## నేడు, రేపు విద్యుత్ సరఫరాకు ఆటంకం

సీతమ్మధార, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా గురు, శుక్రవారాల్లో సీతమ్మధార, కంచరపాలెం, మాధవధార తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇంజనీర్లు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నక్కవానిపాలెం శివాలయం వీధి, క్రాంతినగర్, 60 అడుగుల రోడ్డు, జీవీఎంసీ స్కూల్ ప్రాంతం, సత్యం కూడలి, శారద విద్యానిలయం వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-1 ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. సీతమ్మధార 11 కేవీ వుడా కాంప్లెక్స్ ఫీడర్‌పై మరమ్మతులు చేపడుతున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సీతమ్మధార వుడా కాంప్లెక్స్ ప్రాంతం, లా కళాశాల, సీతమ్మధార శ్రీప్రకాష్ స్కూల్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

కంచరపాలెం: కంచరపాలెం పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీకే నాయుడు తెలిపారు. గవర కంచరపాలెం, దుర్గానగర్, రెడ్డి కంచరపాలెం, సుభాష్‌నగర్, తుమ్మడిపాలెం, గొల్ల కంచరపాలెం, గోకుల్ నగర్, పరమేశ్వరి థియేటర్, తోట వీధి తదితర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

మాధవధార: ఎన్ఎస్‌టీఎల్ సబ్‌స్టేషన్ పరిధిలోని మాధవధార ప్రాంతంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. మాధవధార ఉడాకాలనీ నివాసిత ప్రాంతం, మర్రిపాలెం రైతు బజార్ ఏరియా, జర్నలిస్ట్ కాలనీ, అంబేడ్కర్‌నగర్, ఎన్ఏడీ, శాంతినగర్ ప్రాంతాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# జీవీఎంసీ పాఠశాలల్లో ఆకర్షణీయ ఫలితాలు



విద్యార్థులను అభినందిస్తున్న మధురానగర్ జీవీఎంసీ పాఠశాల ఉపాధ్యాయులు



పి అండ్ టి కాలనీలో ప్రతిభ చాటిన ఎన్ఎంసీహెచ్ జీవీఎంసీ పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు



విద్యార్థినికి మిఠాయి తినిపిస్తున్న రామ్మూర్తి పంతులుపేట ప్రధానోపాధ్యాయుడు

అక్కయ్యపాలెం/మాధవధార/కంచరపాలెం/సీతమ్మధార, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో జీవీఎంసీ పాఠశాలలు ఆకర్షణీయమైన ఫలితాలు సాధించాయి. మునుపటికంటే ఉత్తీర్ణత శాతం మెరుగుపరుచుకున్నాయి. ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 122 మంది పరీక్షలకు హాజరుకాగా 96 మంది పాస్ అయ్యారని ప్రధానోపాధ్యాయిని బి.లక్ష్మీనరస తెలిపారు.



మాధవధార హైస్కూల్ టాపర్ హర్షిణి

ఉత్తర నియోజకవర్గంలోని 50వ వార్డు మాధవధార హైస్కూల్లో 155 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 112 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 8 మంది 550 మార్కులు దాటారు. 87 మంది ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యారు. నోట్ల హర్షిణి 587 మార్కులతో టాపర్‌గా నిలిచింది. బర్మాక్యాంప్ ఏఎస్ఆర్ నగర్ జీవీఎంసీ స్కూల్ నుంచి 99 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 81 మంది పాసయ్యారు. రామ్మూర్తిపంతులపేట ఉన్నత పాఠశాల నుంచి 163 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 109 మంది ఉత్తీర్ణులయ్యారు. 14 మంది 500పైబడి మార్కులు సాధించినట్టు హెచ్ఎం రాపర్తి శ్రీనివాసరావు తెలిపారు. సీతంపేట మధురానగర్ ఉన్నత పాఠశాల్లో 88 మందిలో 78 మంది ఉత్తీర్ణత సాధించారు. 24మంది 500పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను ఎంఈఓ రామారావు, ప్రధానోపాధ్యాయిని శాంతికుమారి, ఉపాధ్యాయులు అభినందించారు. సీతమ్మధార పి అండ్ టి కాలనీలోని ఎన్ఎంసిహెచ్ జీవీఎంసీ పాఠశాల్లో 168 మంది పరీక్షలు రాయగా 107 మంది ఉత్తీర్ణత సాధించారు. 55 మంది ప్రథమ శ్రేణిలో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ అభినందించారు.

### గుబాళించిన చరణ్ ప్రతిభ

సీతమ్మధార: చైతన్యనగర్ మద్దిలపాలెంలో నివాసం ఉంటున్న, గాయత్రి విద్యానిలయంలో చదువుతున్న కెడిఎస్ఎస్ చరణ్ 600కి 594 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు.



ద్వారకానగర్‌లోని భాష్యం పాఠశాల్లో 131 మంది (శతశాతం) ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, గరిష్టంగా 593 మార్కులు తెచ్చుకున్న తీగల నవ్యను సంస్థ చైర్మన్ భాష్యం రామకృష్ణ, విశాఖ భాష్యం విద్యా సంస్థల పీఈవో ఎం.సత్యం, జోనల్ ఇంచార్జ్ కె.వెంకట్‌లు అభినందించారు.

### విశ్వతేజ విద్యార్థుల ఘనత

తాటిచెట్లపాలెం విశ్వతేజ పాఠశాలలో పరీక్షకు హాజరైన విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత పొందారు. పి.కుసుమంజలి (589) మార్కులు సాధించడం గర్వకారణమని ప్రిన్సిపాల్ భాస్కరరావు తెలిపారు. 61 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, వీరిలో 30 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు.

### హరగోపాల్ స్కూల్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు

అక్కయ్యపాలెం: గ్రేటర్ 42వ వార్డులోని హరగోపాల్ స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. 600 మార్కులకు



గౌతంకుమార్, భావన లక్ష్మిలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శంకరరావు నాయుడు

డి.గౌతంకుమార్ (594), కె.భావనలక్ష్మి (590) మార్కులు సాధించారు. 580కి పైగా 16 మంది, 550కి పైగా 42 మంది, 500కి పైగా 85 మంది విద్యార్థులు సాధించడం ఆనందంగా ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ శంకరరావు నాయుడు తెలిపారు.

# రాంజీ ఎస్టేట్ పాఠశాల అప్‌గ్రేడేషన్‌కు పరిశీలన



డీఈవో ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న అరుణ్‌బాబు

కంచరపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 47వ వార్డు పరిధి రాంజీ ఎస్టేట్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇక్కడ కొండవాలు గ్రామాలకు అందుబాటులో ఉన్న ఏకైక పాఠశాల ఇదే కావడంతో దీర్ఘకాలంగా అప్‌గ్రేడేషన్ చేయాలని స్థానికుల నుంచి డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఇటీవల కలెక్టరు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కారం చూపాలని కోరారు. కలెక్టరు ఆదేశాల మేరకు డీఈవో బుధవారం పాఠశాలను సందర్శించి అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. డీఈవో వచ్చారనే విషయం పలువురు స్థానిక కూటమి నాయకులకు తెలియడంతో అక్కడకు వచ్చి సమస్య తీవ్రతను డీఈవోకు వివరించారు. కొండవాలు గ్రామాల్లో నివాసం ఉంటున్న విద్యార్థులు ఉన్నత పాఠశాల కోసం మెట్టు వద్ద ఉన్న ఆర్పేపేట స్కూల్‌కి వెళ్లాల్సి వస్తోందన్నారు. జాతీయ రహదారిని దాటి వెళ్లాల్సి రావడంతో గతంలో పలువురు ప్రమాదాలకు గురై మరణించారని పేర్కొన్నారు. పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తే ఇక్కడ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని డీఈవోకు విజ్ఞప్తి చేశారు. ఆయనను కలిసిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు గుణుపూడి అరుణ్‌బాబు, వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి, మొక్కా రాజారావు, గుణుపూడి అరుణ తదితరులు ఉన్నారు. గోపాలపట్నం ఎంఈవో డి.దివాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో పార్టీ జెండా అవనతం



ఉగ్రదాడిలో మృతులకు జనసేన పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు

సీతంపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ జెండాను అవనతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు మృతిచెందడం అత్యంత బాధాకరమని, అమాయకులపై దాడులు అమానవీయమన్నారు. ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణవేత్త, బోలిశెట్టి సత్యనారాయణ, శివప్రసాద్‌రెడ్డి, కార్పొరేటర్లు వసంత లక్ష్మి, కందుల నాగరాజు, మహ్మద్ షాదిక్, దల్లి గోవిందరెడ్డి, పీతల మూర్తియాదవ్, ఉషశ్రీ, మేరిజోన్స్, నాయకులు పాల్గొన్నారు.

### ఉగ్ర దాడికి ఖండన

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన హేయమైన ఉగ్రవాద దాడిని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని అధ్యక్ష, కార్యదర్శులు వి.రమేష్, శ్రీకాంత మిశ్రా తెలిపారు. ఈ హింసాత్మక సంఘటనలో ఎల్ఐసీ ఆఫీసర్ సహా 26 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర వేదనకు గురిచేసిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నామన్నారు. క్షతగాత్రులు కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా టేబుల్ టెన్నిస్ క్రీడా దినోత్సవం



టేబుల్ టెన్నిస్ క్రీడా దినోత్సవం సందర్భంగా అతిథులు, ప్రతినిధులతో క్రీడాకారులు

విశాఖపట్నం స్పోర్ట్సు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడా దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. రైల్వే ఇండోర్ స్పోర్ట్సు ఎన్‌క్లేవ్‌లో టేబుల్ టెన్నిస్ సంఘం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ డి.వి.ఎస్.వై.శర్మ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలలో అంతర్జాతీయ, జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, కోచ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ శారదప్రసాద్, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత ఎస్.ఉష ముఖ్య అతిథులుగా హాజరై అంతర్జాతీయ క్రీడాకారులు వి.సంయుక్త, పి.మహిధర్ వర్మ, పి.వి.మణికుమార్, జాతీయ స్థాయి క్రీడాకారులు ఎం.ప్రజ్ఞాన్, టి.సాయిచరణ్, ఎస్.కె.ఆరిఫా సుల్తాన, సీహెచ్ఎంఎన్.బాలాజీ, టి.సన్విక, శుభంకర్, ఎస్.కె.రబ్బాని, ఎం.సాయి కౌశిక్, రేణుక సత్య, సీహెచ్‌వి.అభిరామ్, టి.శ్రీసాహితిరాజ్, ఎం.మోహిత గాయత్రి, వి.హార్థికరామ్, మోహితలను సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి టోర్నీలలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ప్రతినిధులు, కోచ్‌లందరూ కలిసి ముఖ్య అతిథులు శారదప్రసాద్, ఉషను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఒలింపియన్ ఎం.వి.మాణిక్యాలు, పి.వి.ఎస్.సూర్యారావు, బి.విస్సు, అబ్బాస్, మురళి పాత్రో, మోహనబాబు, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం విజయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం విద్యాసంస్థల ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఆంజనేయులు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో భాష్యం విద్యా సంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారని ఆ సంస్థ ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి జీవీ ఆంజనేయులు తెలిపారు. ఎంవీపీ కాలనీలోని పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంవీపీ బ్రాంచిలో 113 మంది విద్యార్థులు హాజరై, నూరు శాతం విజయం సాధించారని తెలిపారు. తమ సంస్థ నుంచి రాష్ట్ర స్థాయిలో కాకినాడకు చెందిన స్నేహాంజలి 600 మార్కులు తెచ్చుకుని ఎస్ఎస్‌సీ బోర్డు చరిత్రలో రికార్డు సృష్టించిందని తెలిపారు. ఎంవీపీ క్యాంపస్ నుంచి 599 మార్కులతో ఆళ్ల లిఖిత, 592 మార్కులతో బద్వేటి కౌశిక్ రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచారని తెలిపారు. 587 మార్కులతో తోట నిఖిల్ ఉండగా, 550 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు, 500కు పైగా సాధించిన వారు 68 మంది, లెక్కల్లో నూటికి నూరు సాధించిన వారు పది మంది, 90కి పైగా సాధించిన వారు 52 మంది, సైన్స్‌లో నూటికి నూరు ఒకరు సాధించగా, 90కి పైగా మార్కులు తెచ్చుకున్నవారు 61 మంది ఉన్నారని తెలిపారు. తొమ్మిది మంది సాంఘిక శాస్త్రం, నలుగురు తెలుగులో నూటికి నూరు మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ రామకృష్ణ అభినందించారన్నారు.

## మే 19 నుంచి సప్లమెంటరీ పరీక్షలు: డీఈవో

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష తప్పిన విద్యార్థులు ఈ నెల 24 నుంచి 30 మధ్య అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించాలని కోరారు. అపరాధ రుసుముతో ఒక సబ్జెక్టుకు రూ.50 వంతున మే 1 నుంచి 18 మధ్య ఏపీ ఆన్‌లైన్‌లో చెల్లించాలని తెలిపారు. ప్రస్తుతం వెలువడిన ఫలితాల్లో మార్కుల రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేయదలచిన విద్యార్థులు సబ్జెక్టుకు రూ.500 వంతున, రీ వెరిఫికేషన్‌కు రూ.వెయ్యి చొప్పున ఈ నెల 24 నుంచి మే 1 మధ్య ఆన్‌లైన్‌లో రుసుము చెల్లించాలని డీఈవో సూచించారు.

# టెన్త్‌లో 89.14% పాస్

... 1వ పేజీ తరువాయి

ద్వితీయశ్రేణి, 1,147 మంది తృతీయ శ్రేణిలో పాసయ్యారు.

### మెరుగైన స్థానం

జిల్లాల విభజన తరువాత 2023లో 82.68 శాతంతో రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలవగా, 2024లో 91.15 శాతానికి ఉత్తీర్ణత పెరిగినా ఎనిమిదో స్థానానికి దిగజారింది. అయితే గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత ఫలితాల్లో ఉత్తీర్ణత తగ్గినా 2023 మాదిరిగానే మూడో స్థానం సాధించింది.

### టాప్ 20లో నలుగురు విశాఖ బాలికలు

600 మార్కులకు అత్యధికంగా అంటే 599, 598 మార్కులు సాధించిన 20 మందిలో నలుగురు విశాఖకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ఆ నలుగురూ బాలికలే కావడం విశేషం. ఎంవీపీ కాలనీలోని భాష్యం పాఠశాలలో చదివే ఆళ్ల లలిత, పెందుర్తి నారాయణ స్కూలు విద్యార్థిని నారాయణశెట్టి సాయి తన్విలు 599 మార్కులు తెచ్చుకున్నారు. బక్కన్నపాలెం శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని బొడ్డు హృదయ శాంతి, పెందుర్తి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని అబ్దుల్ సమీర భాను 598 మార్కులు సాధించారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో 593 మార్కులతో వేపగుంట బాలిక టాప్

ప్రభుత్వ పాఠశాలలల విద్యార్థులు మార్కుల సాధనలో ప్రతిభ చూపారు. వేపగుంట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇండిగ వేద 593 మార్కులతో జిల్లాలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో టాపర్‌గా నిలిచింది. భీమిలి ఏపీ రెసిడెన్సియల్ బాలిక రెడ్డి భవ్యశ్రీ 592, నరవ జడ్పీ పాఠశాల బాలిక రెడ్డి సౌజన్య, నగరంలోని జ్ఞానానికేతన్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థి డబ్బీరు సాయిచరణ్ 592 మార్కులు సాధించారు.

## ఏపీ రెసిడెన్సియల్ పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత

... 1వ పేజీ తరువాయి

తరువాత డీఈవో ఎస్.ప్రేమ్‌కుమార్, ఇతర అధికారులు కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్తీర్ణతకు పక్కాగా ప్రణాళిక అమలుచేయడంతో మంచి ఫలితాలు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలలో బోధన అందించాలని సూచించారు. అనంతరం విద్యాశాఖాధికారులు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌ను కలిసినప్పుడు ఆయన అభినందించారు.

## విశాఖలో ఈఎస్ఐ మెడికల్ కళాశాల

... 1వ పేజీ తరువాయి

దత్తాత్రేయ ప్రకటించారు. కానీ ఎందుకనో మెడికల్ కాలేజీ ప్రతిపాదన పక్కన పడింది. భూ వివాదం వల్ల ఆస్పత్రి పనులు కూడా ప్రారంభం కాలేదు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా ఈఎస్ఐసీ ఆస్పత్రి నిర్మాణంపై పెద్దగా దృష్టి పెట్టలేదు. అడిగినంత భూమీ ఇవ్వలేదు. ఎట్టకేలకు బీజేపీ నాయకులే ఢిల్లీలో మాట్లాడి 2023 ఏప్రిల్ 10న పనులు ప్రారంభింపజేశారు. దీనికి పూర్తి నిధులు మంజూరుచేసి, నిర్మాణ బాధ్యతలను సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ విభాగానికి అప్పగించారు. తొలి దశలో 350 పడకల ఆస్పత్రి, రెండో దశలో 50 పడకలతో సూపర్ స్పెషాల్టీ బ్లాక్ నిర్మించనున్నారు. 2025 అక్టోబరు నాటికి మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే పనులు అనుకున్నంత వేగంగా జరగడం లేదు. దీనిపై సరైన సమీక్షలు జరగకపోవడం వల్ల నత్తనడకన సాగుతున్నాయి.

### భూమి ఎక్కడ ఇస్తారో...?

కేంద్రం మెడికల్ కళాశాల ప్రకటించినా రాష్ట్ర ప్రభుత్వమే భూమి కేటాయించాలి. షీలానగర్‌లోనే కొత్త ఆస్పత్రి పక్కన భూమి కేటాయిస్తే అనువుగా ఉంటుంది. దూరంగా ఎక్కడ కేటాయించినా ఇబ్బందులు తప్పవు. ఇప్పుడు ఇబ్బడి ముబ్బడిగా ఎక్కడికక్కడే మెడికల్ కాలేజీలు వచ్చినందున, దీనిని కూడా సద్వినియోగం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూమి కేటాయించాల్సి ఉంది. వేలాది ఎకరాలను పరిశ్రమలకు కేటాయిస్తున్న నేపథ్యంలో వాటిలో పనిచేసే కార్మికులకు మెడికల్ కళాశాల కూడా అంతే అవసరమనే విషయం గుర్తించాల్సి ఉంది.

## రైల్వేస్టేషన్ పునర్నిర్మాణంపై నీలినీడలు

... 1వ పేజీ తరువాయి

ఒక కాంట్రాక్టర్ నుంచి ముంబైలో భారీ లంచం తీసుకుంటూ సీబీఐకి దొరికిపోయిన సంగతి తెలిసిందే. దాంతో రైల్వే అధికారులు కాంట్రాక్టర్ల విషయంలో అంటీ ముట్టనట్టుగా ఉంటున్నారు. ఓ వైపు రూ.456 కోట్ల భారీ బడ్జెట్. మరో వైపు ఏమైనా ఆశిస్తే సీబీఐకి పట్టించేస్తారేమోననే భయం. ఈ ఊగిసలాట, అనుమానాలతో కాంట్రాక్టర్‌పై పనుల ప్రారంభానికి ఒత్తిడి తేవడం లేదనే వాదన కూడా వినిపిస్తోంది. తూర్పు కోస్తా రైల్వే జోన్ అధికారులు విశాఖపట్నంపై ఎప్పటిలాగే సవతి ప్రేమ చూపిస్తూ పనులు ప్రారంభించకపోయినా సంబంధం లేనట్టుగా ఉంటున్నారు.

### ఎన్నో ప్రతిపాదనలు

రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం పూర్తయితే రెండు కొత్త ప్లాట్‌ఫారాలతో పాటు లోపల 32 ఎస్కలేటర్లు, 20 లిఫ్టులు, బయట వాహనాల పార్కింగ్ కోసం మల్టీ లెవెల్ కారు పార్కింగ్ భవనం వంటివి వస్తాయి. అన్ని తరగతుల ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి అవసరమైన వసతులు, పరిశుభ్రతతో కూడిన ఫుడ్ స్టాళ్లు, పేయింగ్ రెస్ట్‌రూమ్‌లు, ఇలా అనేక సౌకర్యాలు రానున్నాయి. వాస్తవానికి 2025 చివరికి ఈ ప్రాజెక్టు పూర్తికావాలి. ఇంకో ఎనిమిది నెలలు మాత్రమే వ్యవధి ఉంది. ఇప్పటికిప్పుడు పనులు ప్రారంభించినా పూర్తి కావడానికి కనీసం రెండేళ్లు పడుతుంది. విశాఖపట్నం ఎంపీతో పాటు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ కూడా అయిన పక్క జిల్లా ఎంపీ సీఎం రమేశ్ కూడా దృష్టిపెడితే వెంటనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## రుషికొండ బీచ్‌పై వీడని నిర్లక్ష్యం

... 1వ పేజీ తరువాయి

పోతున్నారు. ఇక్కడ పర్యాటకులు స్నానాలు చేసేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత బీచ్ నిర్వాహకులపై ఉంది. కానీ ఇక్కడ చెత్త చూసి ఎవరూ స్నానానికి దిగడం లేదు. అలాగే సందర్శకులు కొందరు ఇటీవల స్వల్పగాయాలకు గురైతే ప్రథమ చికిత్స కోసం అక్కడ విచారించారు. ఎటువంటి మందులు అందుబాటులో లేకపోవడంతో గీతం మెడికల్ కాలేజీకి వెళ్లి చికిత్స తీసుకున్నారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ తరువాత జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రెండుసార్లు బీచ్‌కు వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేసి, పలు సూచనలు చేశారు. అయితే ఎందుకనో అక్కడి సిబ్బంది అధికారులకు సహకరించడం లేదనే అనుమానాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ మరోసారి అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ఎవరు ఏ బాధ్యతలు నిర్వహిస్తున్నారో తెలుసుకొని తగిన సూచనలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీచ్ బాధ్యతలు వేరొకరికి అప్పగించకుండా స్వయంగా కలెక్టరే తరచూ రుషికొండ బీచ్‌ను సందర్శించాల్సి ఉంది.



## ముగిసిన రైల్వే అంతర్గత పోటీలు

విశాఖపట్నం స్పోర్ట్సు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ నిర్వహించిన వాల్తేరు డివిజన్ అంతర్గత పురుషుల వెయిట్ లిఫ్టింగ్ టోర్నీలో క్యారేజ్ అండ్ వ్యాగన్స్ (సీ అండ్ డబ్ల్యు) జట్టు ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోగా, కమర్షియల్ విభాగం ద్వితీయ స్థానంలో నిలిచింది. రైల్వే వెయిట్ లిఫ్టింగ్ హాల్లో బుధవారం జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి స్పోర్ట్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఉష ముఖ్య అతిథిగా హాజరై వివిధ విభాగాల్లో విజేతలకు ట్రోఫీ, పతకాలు అందజేసి అభినందించారు. వెయిట్ లిఫ్టింగ్ ప్రతినిధి జి.వెంకటరామ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం



నూతన భవనాలు ప్రారంభిస్తున్న ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, కార్పొరేటర్ గంకల కవిత

కంచరపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 48వ వార్డు పరిధి జైభారత్ నగర్, ఇందిరానగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, కార్పొరేటర్ గంకల కవిత, జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ బుధవారం ప్రారంభించారు. వార్డు పరిధి ఇందిరానగర్-1లో పారిశుధ్య కార్మికుల కోసం నిర్మించిన నూతన భవనం, బర్మాక్యాంప్ శ్మశానం వద్ద వెయిటింగ్ హాల్, ఫ్రీజర్ రూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ సుమారు రూ.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తామన్నారు. కొండవాలు ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. జడ్పీ రాము, బీజేపీ నాయకుడు గంకల అప్పారావు, ఎండీ నజీర్, గొర్లె అప్పారావు, నాగమణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మురళీనగర్: గ్రేటర్ 49వ వార్డు బర్మాక్యాంప్ మాణిక్యాంబ కాలనీలో రూ.1.89 కోట్లతో గెడ్డ కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు శంకుస్థాపన చేశారు. కామాక్షినగర్ రైల్వే సొసైటీ ఏరియాలో రూ.29.70 లక్షలతో బి.టి. రోడ్డు నిర్మాణ పనులను ఆరంభించారు. ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. గెడ్డ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించడంతో మాణిక్యాంబ కాలనీ వాసులు, బర్మాక్యాంప్ కామాక్షినగర్ రైల్వే సొసైటీ నివాసిత ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## రాజీవ్‌నగర్‌లో విద్యుత్ ఇబ్బందులు

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పాత డెయిరీఫారానికి సమీపంలోగల రాజీవ్ నగర్‌లో విద్యుత్ సరఫరా సరిగా లేక ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే వేసవి కాలం కావడం, ఎండలు మండిపోతుండడం, విద్యుత్ సరఫరా ఎప్పటికప్పుడు నిలిచిపోతుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొన్నిసార్లు లోవోల్టేజీ, మరికొన్నిసార్లు హైవోల్టేజీతో నష్టపోతున్నామని వాపోయారు. అధికారులు వెంటనే తమ ఇబ్బందులను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సచివాలయం ఆవరణలో చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): 'స్వచ్ఛతకు దూరంగా శ్రీకృష్ణాపురం సచివాలయం' శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. జోన్-2 ఏఎంహెచ్‌ఓ కిషోర్ సిబ్బందితో వెళ్లి అక్కడ పరిసరాలను చూసి అవాక్కయ్యారు. కార్యాలయం ముందు ఇలా చెత్త ఉంచుకుని ప్రజలకు స్వచ్ఛత గురించి ఎలా చైతన్యపరచగలమని సిబ్బందిని ప్రశ్నించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు ఆదేశాలతో సిబ్బంది అక్కడ ఉన్న చెత్తను తొలగించారు. సచివాలయం ప్రాంతంలో పరిస్థితి మెరుగవడంతో బుధవారం వివిధ పనులపై వచ్చిన వారు ఇన్నాళ్లకు ఆంధ్రజ్యోతి ధర్మాన పరిశుభ్రంగా కనిపించిందని వ్యాఖ్యానించారు.

## 'సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి'



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మే నెల 10, 11 తేదీల్లో మురళీనగర్‌లో జరగనున్న సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని విశాఖ తూర్పు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె. రెహమాన్ కోరారు. బుధవారం ఆరిలోవ అంబేడ్కర్ జంక్షనులో గోడపత్రికను ఇతర నాయకులతో కలిసి ఆవిష్కరించారు. నగరం చుట్టుపక్కల ఉన్న విలువైన ప్రభుత్వ భూములను కాపాడడానికి సీపీఐ అనేక ఉద్యమాలు చేసిందన్నారు. సింహాచలం పంచగ్రామాల భూసమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆరిలోవలో వైద్యులను నియమించి రోగులకు మందులు ఇవ్వాలని, నగరంలో ఉన్న పరిశ్రమలలో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. మద్దిలపాలెం నుంచి హనుమంతవాక జంక్షను, గాజువాక, సత్యంజంక్షను కారు షెడ్డు నుంచి కొమ్మాది వరకు ఫ్లై ఓవర్లు వేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలన్నారు. జిల్లా సమితి సభ్యురాలు దేవుడమ్మ, ఆరిలోవ ఏరియా కార్యదర్శి లక్ష్మణరావు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాచుబాబు, కె.సందీప్, పుష్పలత, డి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### సినిమా గైడ్

- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి :** జగదాంబ, శరత్, కామేశ్వరి, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2 :** సంగం, శ్రీలీలామహల్, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **గుడ్, బ్యాడ్, అగ్లీ :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, మోహిని (గాజువాక)
- **జాక్ :** రమాదేవి
- **కోర్ట్ :** వెంకటేశ్వర

### రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 10, వంకాయలు (తెలుపు) 15, వంకాయలు (నలుపు) 15, బెండకాయలు 22, పచ్చిమిర్చి 25, కాకరకాయలు 30, బీరకాయలు 32, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 22, క్యాబేజి 16, క్యారెట్ 32 దొండకాయలు 18, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 32, అల్లం (పాతది)44, బరబాటి 22, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 50, దోస కాయ 22, వె ల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 22, కాప్సికమ్ 40, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడదుంపలు 36, కంద 74, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 28, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్‌కోల్ 34, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 18, మామిడి అల్లం 48, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

**కోడిగుడ్లు (నెక్)**

| (వంద - రూ.లలో) | |
|---|---|
| విశాఖపట్నం | 425 |
| విజయనగరం | 429 |
| శ్రీకాకుళం | 429 |

**చికెన్ ధరలు**

| బ్యాగ్ | |
|---|---|
| రైతు ధర | 100 |
| లైవ్ ధర | 120 |
| విత్ స్కిన్ | 210 |
| స్కిన్‌లెస్ | 220 |




బీచ్ రోడ్డులో జరిగిన రాలీలో పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జనసేన నాయకులు



సింహాచలంలో విశ్వహిందూ పరిషత్ మఠ్ మందిర్ విభాగం టోలిపూడిపెద్ది శర్మ ఆధ్వర్యంలో జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు, స్థానికులు

# ఉగ్రవాద చర్య అమానుషం: ఎమ్మెల్యే వంశీకృష్ణ

బీచ్ రోడ్డు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో విశాఖ వాసి చంద్రమౌళి మృతి చెందడం చాలా బాధాకరమని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆర్కేబీచ్ రోడ్డు వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించాలని ఇది హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా సోదరభావంతో కలిసి మెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో మారణ హోమం సృష్టించాలనుకోవడం అవివేకమని ఆందోళన చెందారు. అమాయకులైన ప్రజలపై దాడులు చేయడం బాధాకరమని చెప్పారు. కశ్మీర్‌లో ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. దేశ సమగ్రత శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజాస్వామ్యహితంగా ఎదుర్కొందామని ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలియజేశారు. అనంతరం ఆర్కే బీచ్ కాళీకామాత దేవాలయం నుంచి వైఎంసీఏ కూడలి వరకు పెద్దఎత్తున జనసేన నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, వీర మహిళలు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

**పెదవాల్తేరు :** జమ్ము కశ్మీర్‌లోని పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన విశాఖకు చెందిన చంద్రమౌళి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# 26 నుంచి ఏయూ శతాబ్ది ఉత్సవాలు : వీసీ

వెంకోజీపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఏయూ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అధికారులు సిద్ధమయ్యారని ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ వెల్లడించారు. బుధవారం అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న ఉత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 6 గంటలకు ఆర్కేబీచ్ నుంచి ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు వాకథాన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కలెక్టర్ దీన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం 9 గంటలకు పరిపాలన భవనం వద్ద ఉత్సవాలకు సంబంధించిన బెలూన్‌ను నగర పోలీసు కమిషనర్ బాగ్చి ఎగురవేస్తారన్నారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ప్రధాన వేడుక ప్రారంభమవుతుందన్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఐఐటీ పాలకడ్ డైరెక్టర్ ఆచార్య ఎ.శేషాద్రి శేఖర్ అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. అకడమిక్ విభాగాన్ని బలోపేతం చేయడం, మౌలిక వసతులను పెంపొందించడం,ఔట్రీచ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. వర్సిటీలో నూతన భవనాలు, సెంట్రల్ ల్యాబ్ ఫెసిలిటీ వంటివి, పూర్వ విద్యార్థుల సంఘం, ప్రభుత్వరంగ సంస్థల సీఎస్ఆర్ నిధులతో విభిన్న అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఐకానిక్ టవర్‌ను నిర్మించాలని ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్టు చెప్పారు. త్వరలో విభిన్న కార్యక్రమాలతో కూడిన సవివర నివేదికను అందిస్తామని తెలిపారు.రెక్టార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ రాజశేఖర్

## 'యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి'

వెంకోజీపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న పోటీకి అనుగుణంగా యువత బహుళ నైపుణ్యాలతో రాణించాల్సిన అవసరం ఉందని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ అన్నారు. ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని సాగరిక కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన ఫెస్ట్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఏయూ సిబ్ విద్యార్థులు తమ జ్ఞానాన్ని విశ్వవిద్యాలయానికి వినియోగించాలని సూచించారు. ఏయూలో విభిన్న అంశాలపై ప్రాజెక్టు వర్క్ చేయాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో పుస్తక జ్ఞానం ఒక్కటే సరిపోదన్నారు. నేడు ప్రతి శాస్త్రంతో సాంకేతికత, ఏఐ, ఎంఎల్ వంటివి అనుసంధానం అవుతున్నాయని, అదేవిధంగా బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో కూడా వీటి ప్రాముఖ్యత ఉందన్నారు. బిజినెస్ ఇంజనీరింగ్ వంటి అంశాలు గణితంలో అనుసంధానమై ఉంటాయని, విద్యార్థులు ఆధునిక పోకడలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. ఏయూ సిబ్‌లో విభిన్న దేశాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తున్నారని, తద్వారా భారతీయ విద్యార్థులకు విభిన్న సంస్కృతులను పరిచయం చేసుకోవడం, తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు మాట్లాడుతూ విద్యార్థులకు విదేశాల్లో సైతం ఇంటర్న్ షిప్ అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ 26 దేశాల విద్యార్థులు తమ వద్ద విద్య అభ్యసిస్తున్నారని అన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య జాలాది రవి, ఏయూ సిబ్ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



ఉత్సవంలో అధ్యాపకులు, విద్యార్థులు

## ఘనంగా రామకోటి ఆశ్రమం వార్షికోత్సవం

పద్మనాభం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మద్ది గ్రామంలో రామకోటి ఆశ్రమం తొమ్మిదో వార్షికోత్సవం, దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పరమ శివునికి అభిషేకాలు, స్వయంభూవుగా వెలిసిన దుర్గాదేవికి కుంకుమార్చనలు చేశారు.ఈ సందర్భంగా అఖిలాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు పరమాత్మ నందగిరి స్వామి మాట్లాడుతూ ప్రతి మనిషి ఆధ్యాత్మిక విలువతో ఉన్నతమైన జీవనాన్ని అవలంబించాలన్నారు. తమ వృత్తి ధర్మం,కుటుంబ ధర్మం,సమాజ ధర్మం పాటిస్తూ భగవంతుడి పట్ల నిత్యం ఆరాధనాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం నిర్వాహకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సాధువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బంగారునాయుడు, అర్చకులు నరసింహమూర్తి శర్మ, తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమ వార్షికోత్సవంలో పాల్గొన్న స్వామీజీలు

## పదో తరగతి ఫలితాల్లో శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): శ్రీ కృష్ణాపురంలోని అంబేడ్కర్ గురుకులంలో పదోతరగతిలో ఈ ఏడాది 58 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారిలో 40 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ రత్నవల్లి తెలిపారు. తోటగరువు హైస్కూలులో 355 మందిలో 219 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయిని గరిమెళ్ల దుర్గాభవాని తెలిపారు.

## డీఐఈవోగా మజ్జి ఆదినారాయణ

మద్దిలపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిగా మజ్జి ఆదినారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా డెంకాడ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆదినారాయణ అక్కడ ఆర్ఐవోగానూ పనిచేశారు. పదోన్నతిపై ఆయన్ను విశాఖ జిల్లా ఇంటర్ విద్య అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఇక్కడ పనిచేసిన బి.రాధను అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. ఉదయం బాధ్యతలు స్వీకరించిన ఆదినారాయణకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదినారాయణను రాజమహేంద్రవరంలో ఉన్న జోన్-1 ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్జేడీ)గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ బాధ్యతలు తీసుకున్న అనంతరం రాజమహేంద్రవరంలో ఆర్జేడీ బాధ్యతలు కూడా స్వీకరించారు.



ఆదినారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

# చందకలో దళిత సంఘాల ఆందోళన

ఆనందపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : భూమి అమ్ముతానని నమ్మబలికి తన నుంచి డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని విశాఖకు చెందిన దళిత మహిళ కుంచంగి లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవా రం ఆమె చందక గ్రామంలో తనకు అమ్మజూపిన స్థలం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సర్వే నెంబరు 67/11లో 30 సెంట్లు భూమిని ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల అప్పలనాయుడు తనకు అమ్ముతానని చెప్పి రూ. 97 లక్షల అడ్వాన్స్‌గా తీసుకున్నారని, ఐదేళ్లుగా రిజిస్ట్రేషన్ చేయకుండా రౌడీలతో బెదిరిస్తున్నా రని ఆరోపించారు. తన భర్త రిటైర్‌మెంట్ సొమ్ముతో ఆ భూమిని కొనుగోలు చేశామన్నారు. భూమి కొనుగోలులో మోసపోవడంతో తన భర్త, కుమారుడు మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్, సీపీ ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తరాంధ్ర దళిత సంఘాల నాయకుడు బాగం గోపాలరావు మాట్లాడుతూ లక్ష్మికి న్యాయం చేయకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.



బాధితులకు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యానికి గురై, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను బాధితులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు బుధవారం ఆయన కార్యాలయంలో అందించారు. తోటగరువు గ్రామానికి చెందిన చెరుకూరి కుమారికి రూ.81,245, ఎండవ స్వర్ణకుమారికి రూ.40,000 మంజూరయ్యాయి. వారు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.

## 'మద్యం కేసులో జగన్ పేరు చేర్చేందుకు కుట్ర'

మద్దిలపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మద్యం కేసులో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరును చేర్చేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపించారు. మద్దిలపాలెం వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రభుత్వ రంగంలో మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పారు. ప్రైవేటు రంగంలో లంచాలు వస్తాయా? ప్రభుత్వ రంగంలో లంచాలు వస్తాయా? అని ప్రశ్నించారు. జగన్ హయంలో ఒక్క బెల్ట్‌షాప్ కూడా కనిపించలేదన్నారు. లిక్కర్ స్కాం జరిగింది చంద్రబాబు పాలనలోనేనని ఆరోపించారు. టీడీపీ నేతల కనుసన్నల్లోనే మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సీసాలపై ఉన్న ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువకు విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రూ.వేల కోట్లు కూటమి నేతల జేబుల్లోకి వెళ్తున్నాయని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు.

## 27న గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ సదస్సు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏపీ గ్రంథాలయ పునర్వికాస ప్రతినిధులు

సిరిపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ సదస్సును ఈ నెల 27న విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు ఏపీ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక విశాఖ ప్రతినిధులు తెలిపారు. బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ప్రముఖ కథా రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదిక విశాఖ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలను సరైన పద్ధతుల్లో వినియోగించుకోకపోవడంతో దౌర్భాగ్యస్థితిలో ఉన్నాయన్నారు. విశాఖలోని అతిపెద్ద గ్రంథాలయం స్థలం ఉన్నప్పటికీ చిన్నపాటి ప్లాట్‌లో నడుపుతున్న స్థితి దారుణమన్నారు. గాంధీ సెంటర్ అధ్యక్షుడు డా.కేవీఎస్ మూర్తి, సహృదయ సాహితీ ప్రధాన కార్యదర్శి సీహెచ్.సూర్యనారాయణ, విశాఖ రచయితల సంఘం అధ్యక్షుడు ఆడపా రామకృష్ణ, ఎస్.అప్పారావు, గండికోట విశ్వనాథం, పీవీఎల్ ప్రసాద్, హరివెంకటరమణ, సింహాద్రి అప్పడు, విశాలాంధ్ర మేనేజర్ రాజు, రాంప్రభు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం




రంగనాథన్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న చీఫ్ లైబ్రేరియన్, సిబ్బంది

వెంకోజీపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఏయూ వి.ఎస్.కృష్ణ లైబ్రరీలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్.ఆర్.రంగనాథన్ విగ్రహానికి చీఫ్ లైబ్రేరియన్ ఆచార్య పి.వెంకటేశ్వరులు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుషికొండ బీచ్ నిర్వహణలో నిర్లక్ష్యం

సాగర్‌నగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : రుషికొండ బీచ్‌ను బీజేపీ జిల్లా మాజీ అధ్య క్షుడు మేడపాటి రవీంద్రబుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరు లతో మాట్లాడుతూ బీచ్‌లో గుట్ట గుట్టలుగా చెత్త ఉందని, కేంద్రం టూరిజం అభివృద్ధికి రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ తీసుకువస్తే నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు.

## పాండ్రంగి డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మృతి



పద్మనాభం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పాండ్రంగి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ ఆర్ఎస్‌సీఎల్ సన్యాసిరాజు (దేవుడుబాబు) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. భీమిలి మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సింహరాజుకు వరుసకు సోదరుడయిన ఆయన మొదట టీడీపీలో ఉండి తన భార్యను 2001లో సర్పంచ్‌గా గెలిపించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేతో మనస్పర్థలు రావడంతో కాంగ్రెస్‌లోను, వైసీపీలోను కొనసాగారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

## వేతన బకాయిలు చెల్లించాలి : సీపీఎం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు మూర్తి

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి కూలీలకు గత ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని సీపీఎం నాయకుడు ఆర్ఎస్ఎన్ మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నాగమయ్యపాలెంలో ఉపాధి పనులు జరిగిన ప్రాంతంలో విరామ సమయంలో కూలీ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీలకు రోజుకు రూ. 600 చొప్పున చెల్లించాలని, ఏడాదిలో పని దినాలను 200 రోజులుగా పెంచాలని, పనిచేస్తున్న ప్రదేశంలో తాగునీరు, టెంట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు కె. నాగరాణి, సీఐటీయూ అధ్యక్షుడు ఎస్. అప్పలనాయుడు, నగిరెడ్ల వెంకయ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కుర్రకారు... బైక్‌లతో బేజారు

- బీచ్ రోడ్డులో తరచూ ప్రమాదాలు
- పార్కింగ్‌తో అవస్థలు

బీచ్ రోడ్డు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కుర్రోళ్లు రహదారి ప్రమాదాలతో దుర్మరణం పాలవుతూ కన్నవాళ్లకు కన్నీళ్లు మిగులుస్తున్నారు. వీటిల్లో ఎక్కువ ప్రమాదాలకు తొందరపాటే ప్రధాన కారణం. నిర్లక్ష్యంగా బీచ్ రోడ్డుపై బైక్‌లతో పరుగులు తీసి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నారు.

### బీచ్ రోడ్లలో మరీ ఘోరం

బీచ్ రోడ్డులో రాత్రి పది గంటల తరువాత ఖరీదైన బైక్‌లపై చెవులు మోతెక్కేలా కొందరు కుర్రాళ్లు పరుగులు తీస్తున్నారు. వీళ్ల కారణంగా ఆ రోడ్లపై నడిచేవాళ్లు బెంబేలెత్తుతున్నారు. ఆకతాయి కుర్రాళ్ల తీరుతో వాహన చోదకులకు, పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్ల ప్రమాద తీవ్రత ఉన్నా పోలీసుల పర్యవేక్షణ అంతంతమాత్రంగా ఉంది. నాలుగు మాసాల కిందట బీచ్ రోడ్డులో ప్రత్యేక డ్రైవ్ పెట్టి 33 ఖరీదైన బైక్‌లను పట్టుకున్నారు. తరువాత ఆ ప్రయత్నాలు జరగలేదు. మందు బాబులు కూడా రాత్రిపూట వీరంగం సృష్టిస్తున్నారు.

### పోలీసులేరి?

దాదాపు 4 లక్షల వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి. వీటిని కట్టడి చేయడానికి ఉన్న పోలీసులు కేవలం 50 మందే మాత్రమే. నగరంలో ఇన్‌స్పెక్టర్లతో సహా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం లేదు. ఇందులో నియంత్రణకంటే జరిమానా వేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు.

### ఈ సూచనలు తప్పనిసరి

అత్యధిక ప్రమాదాలకు కింద అంశాలు కారణంగా నిలుస్తున్నాయి. ఎవరికి వారు వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తే ప్రమాదాల సంఖ్య తగ్గించినవాళ్లవుతాం.

- మలుపుల్లో దీర్ఘంగా వాహనాలను తిప్పడం
ఫుట్‌పాత్‌లు లేని నాలుగు లైన్ల రోడ్లలో పాదచారులు కుడివైపు నడవకపోవడం.
- టీ జంక్షన్ల వద్ద వాహనాలు వేగంగా నడపడం
- జీబ్రా క్రాసింగ్‌ల వద్ద నెమ్మదిగా వాహనాలను నడపకపోవడం
- వాహనాల మధ్య నిర్దేశిత దూరం పాటించకపోవడం
- ఎడమవైపు నుంచి ఓవర్ టేక్ చేయడం
- పరిమితికి మించిన వేగంతో బైక్‌లను నడపడం

## అప్పన్న హుండీ ఆదాయం రూ.1.81 కోట్లు



కానుకలు లెక్కిస్తున్న దృశ్యం

సింహాచలం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల ద్వారా సుమారు రూ.1.81 కోట్ల ఆదాయం సమకూరింది. దేవస్థానం ఈఓ కె. సుబ్బారావు సారథ్యంలో దేవదాయ శాఖ ప్రత్యేక అధికారులు శ్రీధర్, సురేశ్ పర్యవేక్షణలో సింహగిరిపై పరకామణి కేంద్రంలో హుండీల లెక్కింపు బుధవారం చేపట్టారు. గత 28 రోజులకు గాను సరాసరిన రోజుకు రూ.6,47,900 ఆదాయం వచ్చింది. నగదు రూపంలో రూ.1,81,41,219 లభించగా 145 గ్రాముల బంగారం, 11.25 కిలోల రజితం ఆభరణాల రూపంలో సమకూరింది. అలాగే యూఏఈకి చెందిన 10 ధీరమ్స్, ఒమన్‌కు చెందిన 210 బైసాలు, ఇంగ్లాండ్‌కు చెందిన 10 పౌండ్లు, అమెరికాకు చెందిన 23 డాలర్లు, ఖతర్‌కు చెందిన 23 రియాలు, కువైట్‌కు చెందిన 10 దినారులు, సింగపూర్, మలేషియా, ఇతర దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ కూడా స్వామివారి ఖజానాకు హుండీల ద్వారా లభించింది. ఈ కార్యక్రమంలో దేవస్థానానికి చెందిన పలు విభాగా ల ఏఈఓలు, పర్యవేక్షణాధికారులు, శ్రీహరి సేవా సిబ్బంది, ఎస్‌వీఎల్ఎన్ వాకర్స్ క్లబ్‌కు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27న కూటమి నాయకులకు అభినందన సభ

మర్రిపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర రజక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 27న జాతీయ రహదారి సమీపంలో కూటమి నాయకులకు అభినందన సభ నిర్వహించనున్నట్లు 53వ వార్డు టీడీపీ నాయకుడు పట్నాల బండబాబు తెలిపారు. రజకుల సమస్యలు పరిష్కరిస్తారనే నమ్మకంతో ఉన్నామన్నారు. అభినందన సభను విజయవంతం చేయాలని కోరుతూ రజక కుటుంబాల ఇళ్లకువెళ్లి ఆహ్వానించారు.

## నేడు, రేపు విద్యుత్ సరఫరాకు ఆటంకం

సీతమ్మధార, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా గురు, శుక్రవారాల్లో సీతమ్మధార, కంచరపాలెం, మాధవధార తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇంజనీర్లు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నక్కవానిపాలెం శివాలయం వీధి, క్రాంతినగర్, 60 అడుగుల రోడ్డు, జీవీఎంసీ స్కూల్ ప్రాంతం, సత్యం కూడలి, శారద విద్యానిలయం వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-1 ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. సీతమ్మధార 11 కేవీ వుడా కాంప్లెక్స్ ఫీడర్‌పై మరమ్మతులు చేపడుతున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సీతమ్మధార వుడా కాంప్లెక్స్ ప్రాంతం, లా కళాశాల, సీతమ్మధార శ్రీప్రకాష్ స్కూల్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

కంచరపాలెం: కంచరపాలెం పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బీకే నాయుడు తెలిపారు. గవర కంచరపాలెం, దుర్గానగర్, రెడ్డి కంచరపాలెం, సుభాష్‌నగర్, తుమ్మడిపాలెం, గొల్ల కంచరపాలెం, గోకుల్ నగర్, పరమేశ్వరి థియేటర్, తోట వీధి తదితర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

మాధవధార: ఎన్ఎస్‌టీఎల్ సబ్‌స్టేషన్ పరిధిలోని మాధవధార ప్రాంతంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. మాధవధార ఉడాకాలనీ నివాసిత ప్రాంతం, మర్రిపాలెం రైతు బజార్ ఏరియా, జర్నలిస్ట్ కాలనీ, అంబేద్కర్‌నగర్, ఎన్ఏడీ, శాంతినగర్ ప్రాంతాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# జీవీఎంసీ పాఠశాలల్లో ఆకర్షణీయ ఫలితాలు



విద్యార్థులను అభినందిస్తున్న మధురానగర్ జీవీఎంసీ పాఠశాల ఉపాధ్యాయులు



పి అండ్ టి కాలనీలో ప్రతిభ చాటిన ఎన్ఎంసీహెచ్ జీవీఎంసీ పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు



విద్యార్థినికి మిఠాయి తినిపిస్తున్న రామ్మూర్తి పంతులుపేట ప్రధానోపాధ్యాయుడు

అక్కయ్యపాలెం/మాధవధార/కంచరపాలెం/సీతమ్మధార, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో జీవీఎంసీ పాఠశాలలు ఆకర్షణీయమైన ఫలితాలు సాధించాయి. మునుపటికంటే ఉత్తీర్ణత శాతం మెరుగుపరుచుకున్నాయి. ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 122 మంది పరీక్షలకు హాజరుకాగా 96 మంది పాస్ అయ్యారని ప్రధానోపాధ్యాయిని బి.లక్ష్మీనరస తెలిపారు.



మాధవధార హైస్కూల్ టాపర్ హర్షిణి

ఉత్తర నియోజకవర్గంలోని 50వ వార్డు మాధవధార హైస్కూల్లో 155 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 112 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 8 మంది 550 మార్కులు దాటారు. 87 మంది ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యారు. నోట్ల హర్షిణి 587 మార్కులతో టాపర్‌గా నిలిచింది. బర్మాక్యాంప్ ఏఎస్ఆర్ నగర్ జీవీఎంసీ స్కూల్ నుంచి 99 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 81 మంది పాసయ్యారు. రామ్మూర్తిపంతులపేట ఉన్నత పాఠశాల నుంచి 163 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 109 మంది ఉత్తీర్ణులయ్యారు. 14 మంది 500పైబడి మార్కులు సాధించినట్టు హెచ్ఎం రాపర్తి శ్రీనివాసరావు తెలిపారు. సీతంపేట మధురానగర్ ఉన్నత పాఠశాల్లో 88 మందిలో 78 మంది ఉతీర్ణత సాధించారు. 24మంది 500పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను ఎంఇఓ రామారావు, ప్రధానోపాధ్యాయిని శాంతికుమారి, ఉపాధ్యాయులు అభినందించారు. సీతమ్మధార పి అండ్ టి కాలనీలోని ఎన్ఎంసిహెచ్ జీవీఎంసీ పాఠశాల్లో 168 మంది పరీక్షలు రాయగా 107 మంది ఉతీర్ణత సాధించారు. 55 మంది ప్రథమ శ్రేణిలో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ అభినందించారు.

### గుబాళించిన చరణ్ ప్రతిభ

సీతమ్మధార: చైతన్యనగర్ మద్దిలపాలెంలో నివాసం ఉంటున్న, గాయత్రి విద్యానిలయంలో చదువుతున్న కెడిఎస్ఎస్ చరణ్ 600కి 594 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు.



ద్వారకానగర్‌లోని భాష్యం పాఠశాల్లో 131 మంది (శతశాతం) ఉతీర్ణత సాధించిన విద్యార్థులను, గరిష్టంగా 593 మార్కులు తెచ్చుకున్న తీగల నవ్యను సంస్థ చైర్మన్ భాష్యం రామకృష్ణ, విశాఖ భాష్యం విద్యా సంస్థల పీఈవో ఎం.సత్యం, జోనల్ ఇంచార్జ్ కె.వెంకట్‌లు అభినందించారు.

### విశ్వతేజ విద్యార్థుల ఘనత

తాటిచెట్లపాలెం విశ్వతేజ పాఠశాలలో పరీక్షకు హాజరైన విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత పొందారు. పి.కుసుమంజలి (589) మార్కులు సాధించడం గర్వకారణమని ప్రిన్సిపాల్ భాస్కరరావు తెలిపారు. 61 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, వీరిలో 30 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు.

### హరగోపాల్ స్కూల్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు

అక్కయ్యపాలెం: గ్రేటర్ 42వ వార్డులోని హరగోపాల్ స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. 600 మార్కులకు



గౌతంకుమార్, భావన లక్ష్మిలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శంకరరావు నాయుడు

డి.గౌతంకుమార్ (594), కె.భావనలక్ష్మి (590) మార్కులు సాధించారు. 580కి పైగా 16 మంది, 550కి పైగా 42 మంది, 500కి పైగా 85 మంది విద్యార్థులు సాధించడం ఆనందంగా ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ శంకరరావు నాయుడు తెలిపారు.

# రాంజీ ఎస్టేట్ పాఠశాల అప్‌గ్రేడేషన్‌కు పరిశీలన

కంచరపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 47వ వార్డు పరిధి రాంజీ ఎస్టేట్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇక్కడ కొండవాలు గ్రామాలకు అందుబాటులో ఉన్న ఏకైక పాఠశాల ఇదే కావడంతో దీర్ఘకాలంగా అప్‌గ్రేడేషన్ చేయాలని స్థానికుల నుంచి డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఇటీవల కలెక్టరు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కారం చూపాలని కోరారు. కలెక్టరు ఆదేశాల మేరకు డీఈవో బుధవారం పాఠశాలను సందర్శించి అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. డీఈవో వచ్చారనే విషయం పలువురు స్థానిక కూటమి నాయకులకు తెలియడంతో అక్కడకు వచ్చి సమస్య తీవ్రతను డీఈవోకు వివరించారు. కొండవాలు గ్రామాల్లో నివాసం ఉంటున్న విద్యార్థులు ఉన్నత పాఠశాల కోసం మెట్టు వద్ద ఉన్న ఆర్పీపేట స్కూల్‌కి వెళ్లాల్సి వస్తోందన్నారు. జాతీయ రహదారిని దాటి వెళ్లాల్సి రావడంతో గతంలో పలువురు ప్రమాదాలకు గురై మరణించారని పేర్కొన్నారు. పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తే ఇక్కడ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని డీఈవోకు విజ్ఞప్తి చేశారు. ఆయనను కలిసిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు గుణుపూడి అరుణ్‌బాబు, వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి, మొక్కా రాజారావు, గుణుపూడి అరుణ తదితరులు ఉన్నారు. గోపాలపట్నం ఎంఈవో డి.దివాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డీఈవో ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న అరుణ్‌బాబు

## జనసేన కార్యాలయంలో పార్టీ జెండా అవనతం



ఉగ్రదాడిలో మృతులకు జనసేన పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు

సీతంపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ జెండాను అవనతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు మృతిచెందడం అత్యంత బాధాకరమని, అమాయకులపై దాడులు అమానవీయమన్నారు. ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణవేత్త, బోలిశెట్టి సత్యనారాయణ, శివప్రసాద్‌రెడ్డి, కార్పొరేటర్లు వసంత లక్ష్మి, కందుల నాగరాజు, మహ్మద్ షాదిక్, దల్లి గోవిందరెడ్డి, పీతల మూర్తియాదవ్, ఉషశ్రీ, మేరిజోన్స్, నాయకులు పాల్గొన్నారు.

### ఉగ్ర దాడికి ఖండన

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన హేయమైన ఉగ్రవాద దాడిని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని అధ్యక్ష, కార్యదర్శులు వి.రమేష్, శ్రీకాంత మిశ్రా తెలిపారు. ఈ హింసాత్మక సంఘటనలో ఎల్ఐసీ ఆఫీసర్ సహా 26 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర వేదనకు గురిచేసిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నామన్నారు. క్షతగాత్రులు కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా టేబుల్ టెన్నిస్ క్రీడా దినోత్సవం



టేబుల్ టెన్నిస్ క్రీడా దినోత్సవం సందర్భంగా అతిథులు, ప్రతినిధులతో క్రీడాకారులు

విశాఖపట్నం స్పోర్ట్స్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడా దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. రైల్వే ఇండోర్ స్పోర్ట్స్ ఎన్‌క్లేవ్‌లో టేబుల్ టెన్నిస్ సంఘం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ డి.వి.ఎస్.వై.శర్మ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలలో అంతర్జాతీయ, జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, కోచ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ శారదప్రసాద్, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత ఎస్.ఉష ముఖ్య అతిథులుగా హాజరై అంతర్జాతీయ క్రీడాకారులు వి.సంయుక్త, పి.మహీధర్ వర్మ, పి.వి.మణికుమార్, జాతీయ స్థాయి క్రీడాకారులు ఎం.ప్రజ్ఞాన్, టి.సాయిచరణ్, ఎస్.కె.ఆరిఫా సుల్తాన, సీహెచ్ఎంఎన్.బాలాజీ, టి.సన్విక, శుభంకర్, ఎస్.కె.రబ్బాని, ఎం.సాయి కౌశిక్, రేణుక సత్య, సీహెచ్.వి.అభిరామ్, టి.శ్రీసాహితిరాజ్, ఎం.మోహిత గాయత్రి, వి.హార్థికరామ్, మోహితలను సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి టోర్నీలలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ప్రతినిధులు, కోచ్‌లందరూ కలిసి ముఖ్య అతిథులు శారదప్రసాద్, ఉషను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఒలింపియన్ ఎం.వి.మాణిక్యాలు, పి.వి.ఎస్.సూర్యారావు, బి.విస్సు, అబ్బాస్, మురళి పాత్రో, మోహనబాబు, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తొలివిడత చందనం అరగదీత



సింహాచలం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి పైపూతగా సమర్పించనున్న తొలివిడత చందనం అరగదీత గురువారం నుంచి ప్రారంభం కానుంది. స్వామివారిపై ఏడాది పొడవునా పన్నెండు మణుగుల (500 కిలోల) చందనం పూతగా సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు చైత్రమాస బహుళ పక్ష ఏకాదశి అనగా ఈనెల 24న తొలి విడత చందనం అరగదీతకు ఆలయ బేడా మండపంలో ప్రత్యేక శిలలను శుభ్రపరిచి, పరిసరాలను పుష్ప మాలికలతో, మామిడి తోరణాలతో, అరటి మొక్కలతో శోభాయమానంగా అలం కరించారు. ఉద యం ప్రభాతారాధనల తరువాత 6.30 గంటలకు అంతరాలయంలో గంధం చెక్కలకు ప్రత్యేక పూజలు చేసి, సంప్రదాయం ప్రకారం ఆలయ ప్రధానార్చకుడు తొలివిడత చందనాన్ని అరగదీయనున్నారు. చంద నం అరగదీత కారణంగా భక్తులకు ఉద యం 7.30 గంటల తరువాత నుంచి స్వామివారి దర్శనాలు లభిస్తాయని అధికారులు తెలిపారు.

## డీఐఈవోగా మజ్జి ఆదినారాయణ

మద్దిలపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిగా మజ్జి ఆదినారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా డెంకాడ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆదినారాయణ అక్కడ ఆర్ఐవోగానూ పనిచేశారు. పదోన్నతిపై ఆయన్ను విశాఖ జిల్లా ఇంటర్ విద్య అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఇక్కడ పనిచేసిన బి.రాధను అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. ఉదయం బాధ్యతలు స్వీకరించిన ఆదినారాయణకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన రైల్వే అంతర్గత పోటీలు

విశాఖపట్నం స్పోర్ట్స్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన వాల్తేరు డివిజన్ అంతర్గత పురుషుల వెయిట్ లిఫ్టింగ్ టోర్నీలో క్యారేజ్ అండ్ వ్యాగన్స్ (సీ అండ్ డబ్ల్యు) జట్టు ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోగా, కమర్షియల్ విభాగం ద్వితీయ స్థానంలో నిలిచింది. రైల్వే వెయిట్ లిఫ్టింగ్ హాల్లో బుధవారం జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్.ఉష ముఖ్య అతిథిగా హాజరై వివిధ విభాగాల్లో విజేతలకు ట్రోఫీ, పతకాలు అందజేసి అభినందించారు. వెయిట్ లిఫ్టింగ్ ప్రతినిధి జి.వెంకటరామ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

కంచరపాలెం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 48వ వార్డు పరిధి జైభారత్ నగర్, ఇందిరానగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, కార్పొరేటర్ గంకల కవిత, జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ బుధవారం ప్రారంభించారు.వార్డు పరిధి ఇందిరానగర్-1లో పారిశుద్ధ్య కార్మికుల కోసం నిర్మించిన నూతన భవనం, బర్మాక్యాంప్ శ్మశానం వద్ద వెయిటింగ్ హాల్, ఫ్రీజర్ రూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ సుమారు రూ.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తామన్నారు. కొండవాలు ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. జడ్సీ రాము, బీజేపీ నాయకుడు గంకల అప్పారావు, ఎండీ నజీర్, గొర్లె అప్పారావు, నాగమణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మురళీనగర్: గ్రేటర్ 49వ వార్డు బర్మాక్యాంప్ మాణిక్యాంబ కాలనీలో రూ.1.89 కోట్లతో గెడ్డ కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు శంకుస్థాపన చేశారు. కామాక్షినగర్ రైల్వే సొసైటీ ఏరియాలో రూ.29.70 లక్షలతో బి.టి. రోడ్డు నిర్మాణ పనులను ఆరంభించారు. ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. గెడ్డ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించడంతో మాణిక్యాంబ కాలనీ వాసులు, బర్మాక్యాంప్ కామాక్షినగర్ రైల్వే సొసైటీ నివాసిత ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



నూతన భవనాలు ప్రారంభిస్తున్న ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, కార్పొరేటర్ గంకల కవిత

# భాష్యం విజయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం విద్యాసంస్థల ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఆంజనేయులు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో భాష్యం విద్యా సంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారని ఆ సంస్థ ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి జీవీ ఆంజనేయులు తెలిపారు. ఎంవీపీ కాలనీలోని పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంవీపీ బ్రాంచిలో 113 మంది విద్యార్థులు హాజరై, నూరు శాతం విజయం సాధించారని తెలిపారు. తమ సంస్థ నుంచి రాష్ట్ర స్థాయిలో కాకినాడకు చెందిన స్నేహాంజలి 600 మార్కులు తెచ్చుకుని ఎస్ఎస్‌సీ బోర్డు చరిత్రలో రికార్డు సృష్టించిందని తెలిపారు. ఎంవీపీ క్యాంపస్ నుంచి 599 మార్కులతో ఆళ్ల లిఖిత, 592 మార్కులతో బద్వేటి కౌశిక్ రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచారని తెలిపారు. 587 మార్కులతో తోట నిఖిల్ ఉండగా, 550 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు, 500కు పైగా సాధించిన వారు 68 మంది, లెక్కల్లో నూటికి నూరు సాధించిన వారు పది మంది, 90కి పైగా సాధించిన వారు 52 మంది, సైన్స్‌లో నూటికి నూరు ఒకరు సాధించగా, 90కి పైగా మార్కులు తెచ్చుకున్నవారు 61 మంది ఉన్నారని తెలిపారు. తొమ్మిది మంది సాంఘిక శాస్త్రం, నలుగురు తెలుగులో నూటికి నూరు మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ రామకృష్ణ అభినందించారన్నారు.

## మే 19 నుంచి సప్లమెంటరీ పరీక్షలు: డీఈవో

ఆరిలోవ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష తప్పిన విద్యార్థులు ఈ నెల 24 నుంచి 30 మధ్య అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించాలని కోరారు. అపరాధ రుసుముతో ఒక సబ్జెక్టుకు రూ.50 వంతున మే 1 నుంచి 18 మధ్య ఏపీ ఆన్‌లైన్‌లో చెల్లించాలని తెలిపారు. ప్రస్తుతం వెలువడిన ఫలితాల్లో మార్కుల రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేయదలచిన విద్యార్థులు సబ్జెక్టుకు రూ.500 వంతున, రీ వెరిఫికేషన్‌కు రూ.వెయ్యి చొప్పున ఈ నెల 24 నుంచి మే 1 మధ్య ఆన్‌లైన్‌లో రుసుము చెల్లించాలని డీఈవో సూచించారు.

# టెన్త్‌లో 89.14% పాస్

... 1వ పేజీ తరువాయి

ద్వితీయశ్రేణి, 1,147 మంది తృతీయ శ్రేణిలో పాసయ్యారు.

### మెరుగైన స్థానం

జిల్లాల విభజన తరువాత 2023లో 82.68 శాతంతో రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలవగా, 2024లో 91.15 శాతానికి ఉత్తీర్ణత పెరిగినా ఎనిమిదో స్థానానికి దిగజారింది. అయితే గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత ఫలితాల్లో ఉత్తీర్ణత తగ్గినా 2023 మాదిరిగానే మూడో స్థానం సాధించింది.

### టాప్ 20లో నలుగురు విశాఖ బాలికలు

600 మార్కులకు అత్యధికంగా అంటే 599, 598 మార్కులు సాధించిన 20 మందిలో నలుగురు విశాఖకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ఆ నలుగురూ బాలికలే కావడం విశేషం. ఎంవీపీ కాలనీలోని భాష్యం పాఠశాలలో చదివే ఆళ్ల లలిత, పెందుర్తి నారాయణ స్కూలు విద్యార్థిని నారాయణశెట్టి సాయి తన్విలు 599 మార్కులు తెచ్చుకున్నారు. బక్కన్నపాలెం శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని బొడ్డు హృదయ శాంతి, పెందుర్తి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని అబ్దుల్ సమీర భాను 598 మార్కులు సాధించారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో 593 మార్కులతో వేపగుంట బాలిక టాప్

ప్రభుత్వ పాఠశాలలల విద్యార్థులు మార్కుల సాధనలో ప్రతిభ చూపారు. వేపగుంట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇండిగ వేద 593 మార్కులతో జిల్లాలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో టాపర్‌గా నిలిచింది. భీమిలి ఏపీ రెసిడెన్సియల్ బాలిక రెడ్డి భవ్యశ్రీ 592, నరవ జడ్పీ పాఠశాల బాలిక రెడ్డి సౌజన్య, నగరంలోని జ్ఞానానికేతన్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థి డబ్బీరు సాయిచరణ్ 592 మార్కులు సాధించారు.

## ఏపీ రెసిడెన్సియల్ పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత

... 1వ పేజీ తరువాయి

తరువాత డీఈవో ఎన్.ప్రేమ్‌కుమార్, ఇతర అధికారులు కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్తీర్ణతకు పక్కాగా ప్రణాళిక అమలుచేయడంతో మంచి ఫలితాలు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలలో బోధన అందించాలని సూచించారు. అనంతరం విద్యాశాఖాధికారులు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌ను కలిసినప్పుడు ఆయన అభినందించారు.

## విశాఖలో ఈఎస్ఐ మెడికల్ కళాశాల

... 1వ పేజీ తరువాయి

దత్తాత్రేయ ప్రకటించారు. కానీ ఎందుకనో మెడికల్ కాలేజీ ప్రతిపాదన పక్కన పడింది. భూ వివాదం వల్ల ఆస్పత్రి పనులు కూడా ప్రారంభం కాలేదు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా ఈఎస్ఐసీ ఆస్పత్రి నిర్మాణంపై పెద్దగా దృష్టి పెట్టలేదు. అడిగినంత భూమీ ఇవ్వలేదు. ఎట్టకేలకు బీజేపీ నాయకులే ఢిల్లీలో మాట్లాడి 2023 ఏప్రిల్ 10న పనులు ప్రారంభింపజేశారు. దీనికి పూర్తి నిధులు మంజూరుచేసి, నిర్మాణ బాధ్యతలను సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ విభాగానికి అప్పగించారు. తొలి దశలో 350 పడకల ఆస్పత్రి, రెండో దశలో 50 పడకలతో సూపర్ స్పెషాల్టీ బ్లాక్ నిర్మించనున్నారు. 2025 అక్టోబరు నాటికి మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే పనులు అనుకున్నంత వేగంగా జరగడం లేదు. దీనిపై సరైన సమీక్షలు జరగకపోవడం వల్ల నత్తనడకన సాగుతున్నాయి.

### భూమి ఎక్కడ ఇస్తారో...?

కేంద్రం మెడికల్ కళాశాల ప్రకటించినా రాష్ట్ర ప్రభుత్వమే భూమి కేటాయించాలి. షీలానగర్‌లోనే కొత్త ఆస్పత్రి పక్కన భూమి కేటాయిస్తే అనువుగా ఉంటుంది. దూరంగా ఎక్కడ కేటాయించినా ఇబ్బందులు తప్పవు. ఇప్పుడు ఇబ్బడి ముబ్బడిగా ఎక్కడికక్కడే మెడికల్ కాలేజీలు వచ్చినందున, దీనిని కూడా సద్వినియోగం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూమి కేటాయించాల్సి ఉంది. వేలాది ఎకరాలను పరిశ్రమలకు కేటాయిస్తున్న నేపథ్యంలో వాటిలో పనిచేసే కార్మికులకు మెడికల్ కళాశాల కూడా అంతే అవసరమనే విషయం గుర్తించాల్సి ఉంది.

## రైల్వేస్టేషన్ పునర్నిర్మాణంపై నీలినీడలు

... 1వ పేజీ తరువాయి

ఒక కాంట్రాక్టర్ నుంచి ముంబైలో భారీ లంచం తీసుకుంటూ సీబీఐకి దొరికిపోయిన సంగతి తెలిసిందే. దాంతో రైల్వే అధికారులు కాంట్రాక్టర్ల విషయంలో అంటీ ముట్టనట్టుగా ఉంటున్నారు. ఓ వైపు రూ.456 కోట్ల భారీ బడ్జెట్. మరో వైపు ఏమైనా ఆశిస్తే సీబీఐకి పట్టించేస్తారేమోననే భయం. ఈ ఊగిసలాట, అనుమానాలతో కాంట్రాక్టర్‌పై పనుల ప్రారంభానికి ఒత్తిడి తేవడం లేదనే వాదన కూడా వినిపిస్తోంది. తూర్పు కోస్తా రైల్వే జోన్ అధికారులు విశాఖపట్నంపై ఎప్పటిలాగే సవతి ప్రేమ చూపిస్తూ పనులు ప్రారంభించకపోయినా సంబంధం లేనట్టుగా ఉంటున్నారు.

### ఎన్నో ప్రతిపాదనలు

రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం పూర్తయితే రెండు కొత్త ప్లాట్‌ఫారాలతో పాటు లోపల 32 ఎస్కలేటర్లు, 20 లిఫ్టులు, బయట వాహనాల పార్కింగ్ కోసం మల్టీ లెవెల్ కారు పార్కింగ్ భవనం వంటివి వస్తాయి. అన్ని తరగతుల ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి అవసరమైన వసతులు, పరిశుభ్రతతో కూడిన ఫుడ్ స్టాళ్లు, పేయింగ్ రెస్ట్‌రూమ్‌లు, ఇలా అనేక సౌకర్యాలు రానున్నాయి. వాస్తవానికి 2025 చివరికి ఈ ప్రాజెక్టు పూర్తికావాలి. ఇంకో ఎనిమిది నెలలు మాత్రమే వ్యవధి ఉంది. ఇప్పటికిప్పుడు పనులు ప్రారంభించినా పూర్తి కావడానికి కనీసం రెండేళ్లు పడుతుంది. విశాఖపట్నం ఎంపీతో పాటు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ కూడా అయిన పక్క జిల్లా ఎంపీ సీఎం రమేశ్ కూడా దృష్టిపెడితే వెంటనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## రుషికొండ బీచ్‌పై వీడని నిర్లక్ష్యం

... 1వ పేజీ తరువాయి

పోతున్నారు. ఇక్కడ పర్యాటకులు స్నానాలు చేసేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత బీచ్ నిర్వాహకులపై ఉంది. కానీ ఇక్కడ చెత్త చూసి ఎవరూ స్నానానికి దిగడం లేదు. అలాగే సందర్శకులు కొందరు ఇటీవల స్వల్పగాయాలకు గురైతే ప్రథమ చికిత్స కోసం అక్కడ విచారించారు. ఎటువంటి మందులు అందుబాటులో లేకపోవడంతో గీతం మెడికల్ కాలేజీకి వెళ్లి చికిత్స తీసుకున్నారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ తరువాత జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రెండుసార్లు బీచ్‌కు వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేసి, పలు సూచనలు చేశారు. అయితే ఎందుకనో అక్కడి సిబ్బంది అధికారులకు సహకరించడం లేదనే అనుమానాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ మరోసారి అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ఎవరు ఏ బాధ్యతలు నిర్వహిస్తున్నారో తెలుసుకొని తగిన సూచనలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీచ్ బాధ్యతలు వేరొకరికి అప్పగించకుండా స్వయంగా కలెక్టరే తరచూ రుషికొండ బీచ్‌ను సందర్శించాల్సి ఉంది.


సీఎంఈ ఏజీఎం ప్రసాద్‌ను సత్కరిస్తున్న విభాగం అధికారులు, ఉద్యోగులు

## ప్లాంట్ పూర్వ వైభవానికి కృషి చేయాలి

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీఎంఈ విభాగం ఏజీఎం ఏఎస్ ప్రసాద్ అన్నారు. విభాగంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌కు సీఎంఈ విభాగం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ప్రసాద్‌ను విభాగ అధికారులు, ఉద్యోగులు సత్కరించారు.కార్యక్రమంలో అధికారులు దినేష్, ఫణిరాజ్, జయప్రకాష్, స్వరూప్ పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ఆపకుంటే నిరవధిక సమ్మె

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ప్రక్రియ ఆపకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు అన్నారు. టౌన్‌షిప్‌లో బుధవారం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ప్లాంట్ యాజమాన్యం అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. కార్మికులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. గత 30 ఏళ్లగా విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఇప్పుడు తొలగించటం సరికాదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.

## బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

ఆటోనగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి కృషి చేస్తున్నట్టు ఏపీ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సీఈఓ నాగసాయి అన్నారు. ఆటోనగర్‌లో బుధవారం సొసైటీ ఆధ్వర్యంలో శుచి ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. సంస్థ లక్ష్యాలను వివరించారు. ఐలా కమిషనర్ ఎ.కిశోర్, స్థానిక బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రఘు కళాశాలలో విద్యార్థిని సస్పెన్షన్

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : రఘు ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్ నాగమణిని చెప్పుతో కొట్టిన ఇంజనీరింగ్ విద్యార్థిని శ్రీలక్ష్మిని కళాశాల యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఈమేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంఘటన తరువాత మధురవాడలో ఉంటున్న విద్యార్థిని తల్లిదండ్రులను అధ్యాపకులు కళాశాలకు పిలిపించారు. తమది శ్రీకాకుళం జిల్లా అని, పిల్లల చదువు కోసం మధురవాడలో ఉంటున్నామని విద్యార్థిని తల్లి చెప్పింది. తన కుమార్తె చేసింది తప్పేనని క్షమించమని కోరింది. ఆ సమయంలో అక్కడే ఉన్న శ్రీలక్ష్మి క్షమించమని అడగవద్దని తల్లిపై కూడా చేయి చేసుకున్నట్టు సమాచారం. ఈ స్థితిలో ఆమెను కళాశాల నుంచి సస్పెండ్ చేశారు. లెక్చరర్ నాగమణి ఉద్యోగం మానేసి వెళ్లిపోయారన్న ప్రచారంలో వాస్తవం లేదని కళాశాల ప్రతినిధులు తెలిపారు.

## సినిమా గైడ్

- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి :** జగదాంబ, శరత్, కామేశ్వరి, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2 :** సంగం, శ్రీలీలామహల్, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **గుడ్, బ్యాడ్, అగ్లీ :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, మోహిని (గాజువాక)
- **జాక్ :** రమాదేవి
- **కోర్ట్ :** వెంకటేశ్వర

## రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 10, వంకాయలు (తెలుపు) 15, వంకాయలు (నలుపు) 15, బెండకాయలు 22, పచ్చిమిర్చి 25, కాకరకాయలు 30, బీరకాయలు 32, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 22, క్యాబేజి 16, క్యారెట్ 32 దొండకాయలు 18, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 32, అల్లం (పాతది)44, బరబటి 22, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 50, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 22, కాప్సికమ్ 40, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడదుంపలు 36, కంద 74,దేముడు చిక్కుడు 64, గోరుచిక్కుడు 28, కూర పెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర 3, పాలకూర 3, తోటకూర 3, మామిడికాయలు 40, కర్రపెండలం 18, మామిడి అల్లం 48, బొప్పాయి 42.

| కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో) | |
|---|---|
| విశాఖపట్నం | 425 |
| విజయనగరం | 429 |
| శ్రీకాకుళం | 429 |

| చికెన్ ధరలు | |
|---|---|
| బ్యాగ్ | |
| రైతు ధర | 100 |
| లైవ్ ధర | 120 |
| విత్ స్కిన్ | 210 |
| స్కిన్‌లెస్ | 220 |

# గాజువాకలో టెన్త్ ఉత్తీర్ణత శాతం 76.48

▸ సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

గాజువాక, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): గాజువాక మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 76.48 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అగనంపూడి హైస్కూల్‌లో 147 మందికి గాను 126 మంది (85.71 శాతం), అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో 88 మందికి 68 మంది (77.27 శాతం), మింది హైస్కూల్‌లో 124 మందికి 116 (93.55 శాతం), గాజువాక హైస్కూల్‌లో 410 మందికి 269 (65.61శాతం), కణితి హైస్కూల్‌లో 222 మందికి 169 మంది (76.13 శాతం), యారాడ హైస్కూల్‌లో 42కు 42 మంది (వంద శాతం) ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 1,033మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా 790 మంది (76.48 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అలాగే పెదగంట్యాడ మండలంలోని నడుపూరు హైస్కూల్‌లో 362 మందికి 282 మంది, ఇస్లాంపేట హైస్కూల్‌లో 138 మందికి 93 మంది, గంగవరం హైస్కూల్‌లో 60కు 58మంది ఉత్తీర్ణత సాధించారు.


మల్కాపురం జీవీఎంసీ హైస్కూల్‌లో విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

### మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల టాప్

మల్కాపురం: మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గ్రేటర్ పరిధిలో 17 పాఠశాలల పదోతరగతి విద్యార్థులకంటే మల్కాపురం పాఠశాల విద్యార్థిని కొయిలాడ రేఖ 589 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఇదే పాఠశాలలో చదివిన ఎం.హేమలత 587, పి.రాకేశ్‌కుమార్ 581 మార్కులను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం అరుణకుమారి ఈ విద్యార్థులను ఘనంగా సత్కరించారు. పాఠశాల నుంచి 112 మంది బాలురులు, 107 మంది బాలికలు మొత్తం 219 మంది పరీక్షకు హాజరుకాగా, బాలురు 101 మంది. బాలికలు 96 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 142మంది ప్రథమ శ్రేణి, 35 మంది ద్వితీయశ్రేణి, 20 మంది తృతీయశ్రేణులోను ఉత్తీర్ణత సాధించారు. 44 మంది విద్యార్థులు 500కు పైగానే మార్కులు సాధించారు. వీరందరినీ హెచ్‌ఎం, ఎంఈవోలు త్రినాధ్‌రావు, వెంకట్రావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ మాధురి, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు అభినందించి మిఠాయిలు పంచిపెట్టారు. శ్రీహరిపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల నుంచి 101 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 77 మంది ఉత్తీర్ణత చెందారు. 24 పరీక్ష తప్పారు. ఈ పాఠశాల నుంచి కె.జాస్మిన్ 564 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. షిప్‌యార్డు గాంధీగ్రామ్ పాఠశాల నుంచి 58 మంది పరీక్ష రాయగా 48మంది ఉత్తీర్ణత చెందారు. 10 మంది పరీక్ష తప్పారు.

**అక్కిరెడ్డిపాలెం:** మింది హైస్కూల్‌లో 124 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా 116 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో పి పూజిత 580 మార్కులు సాధిచింది. వీరిని హెచ్‌ఎంపీవీఎస్ ఆంజనేయ అభినందించారు... అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో 88 మందిలో 68 మంది ఉత్తీర్ణత సాధించారు. సీ హెచ్ కుమార్‌తేజ 577 మార్కులు సాధించాడు. వీరిని ప్రధానోపాధ్యాయులు ఎంఎల్ ఎస్ కాంతంతో పాటు వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష అభినందించారు.


మింది హైస్కూల్‌లో 580 మార్కులు సాధించి పూజితను అభినందిస్తున్న హెచ్‌ఎం

### కణితి జడ్పీ హైస్కూల్..

కూర్మన్నపాలెం: కణితి జడ్పీ ఉన్నత పాఠశాల విధా.జీవీఎంసీ 87వార్డు కణితి హైస్కూల్ నుంచి 222 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 169 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో అలక్తొ చాందిని....572 మార్కులు, బాదంపూడి శ్యామ్ (570),పి.రాఘవేంద్రరావు (563), మార్కులు రాగా, 500 మార్కులు దాటి 18 మందికి వచ్చాయనీ, ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బి.సూర్య ప్రకాష్, ఉపాధ్యాయులు మన్నాజీ, శ్రీనువాస్‌లు,నారాయణ,నర్సింగరావు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.


శిశిర 587
అగనంపూడి జడ్పీ స్కూల్

### అగనంపూడిలో..

అగనంపూడి: అగనంపూడి జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు హెచ్‌ఎం కృష్ణ తెలిపారు. 147 విద్యార్థులకు పరీక్ష రాయగా 127 మంది ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. ఏఎల్‌ఎస్‌ఎన్. శిశిర 587 మార్కులు సాధించి పాఠశాలకు టాపర్‌గా నిలిచారు. ఎజ రూస్సీ 578 మార్కులు సాధించి రెండో స్థానం, వి. దీపిక 575 మార్కులు సాధించి మూడో స్థానం దక్కించుకున్నట్లు చెప్పారు. అగనంపూడి పినమడక జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి ఫలితాల్లో 18 మంది విద్యార్థులకు గాను 18 మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం కొండబాబు తెలిపారు. గగనం అనూరాధ 559 మార్కులతో ప్రథమ స్థానం, ఎస్. ప్రవీణ్‌కుమార్ 558 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, జాగాన లీలాసాయివర్ధన్ 557 సాధించి మూడో స్థానంలో నిలిచారు.


అక్కిరెడ్డిపాలెంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

## నడుపూరు జడ్పీ స్కూల్ విద్యార్థుల జైత్రయాత్ర

▸ పెదగంట్యాడ వీధుల్లో ప్రచారం

గాజువాక, ఏప్రిల్ 23 ( ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పదో తరగతి పరీక్షల్లో ఫలితాలు సాధించిన పెదగంట్యాడ మండలం నడుపూరు జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వినూత్నంగా విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. బుధవారం విడుదలైన పరీక్షల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు 584, 580, 575 అత్యధిక మార్కులు సాధించారు. అలాగే, 15 మందికి 550 మార్కులు, 49 మందికి 500 మార్కులు సాధించి సత్తాచాటారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మూడు కార్లు, ఇతర వాహనాలు, పాఠశాల ఉపాధ్యాయులు 40 బైక్స్‌తో ర్యాలీ జరిపారు. పాఠశాల నుంచి పెదగంట్యాడ పురవీధుల్లో తిరుగుతూ పదోతరగతిలో తమ పాఠశాలలో సాధించిన మార్కులను మైక్ ప్రచారంచేశారు. ఈ హైస్కూల్ విద్యార్థులకు అత్యధిక మార్కులు రావడంపై జనాల్లో చర్చనీయాంశంగామారింది. పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే అత్యధిక మార్కులు సాధించినట్టు పలువురు ప్రశంసిస్తున్నారు.


ర్యాలీలో పాల్గొన్న పదోతరగతి విద్యార్థులు



సాధించిన మార్కుల ప్లకార్డులతో విద్యార్థులు

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే టాప్

▸ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా సర్కారు బడుల ఫలితాలు


గంట్రెడ్డి సౌజన్య 591/600


పి.హర్షవర్ధన్ 590/600


ఇల్లపు జాహ్నవి 585/600


ఎస్.బాబూ కుషల్ కుమార్ 583/600


డి.మనీషా 582/600

గోపాలపట్నం, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది పదోతరగతి ఫలితాల్లో నరవ జడ్పీ హైస్కూల్‌కు చెందిన గంట్రెడ్డి సౌజన్య 591 మార్కులు సాధించి పాఠశాలకు ప్రథమ స్థానంలో నిలిచింది. 564 మార్కులతో కె.వందన ద్వితీయ స్థానంలో, 556 మార్కులతో ఎస్. నిషాంత్, ఎన్. రాజీ తృతీయ స్థానంలో నిలిచారు. పాఠశాల నుంచి 123 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 111 మందిఉత్తీర్ణులయారు. గోపాలపట్నం పరిధిలో జడ్పీ బాలురోన్నత పాఠశాలకు చెందిన పి.హర్షవర్ధన్ నాయుడు 590 మార్కులు సాధించి పాఠశాలకు ప్రథమ స్థానంలో నిలిచాడు.ఎం.హరిణీ జయశ్రీ, బి. జ్ఞానప్రకాశ్ 578 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో ఉన్నారు. ఈ పాఠశాల నుంచి పరీక్షలు రాసిన 203 మంది విద్యార్థుల్లో 142 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. నరవ బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు చెందిన ఎస్. బాబూ కుషాల్ కుమార్ 583 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. 569 మార్కులతో జీ. రాజేశ్, వై. నిఖిల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ పాఠశాల నుంచి పరీక్షరాసిన 67 మందికి మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణులై, శాతం ఉత్తీర్ణత సాధించారు. స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఇల్లపు జాహ్నవి 585 మార్కులు సాధించి ప్రథమ, ఇరోతు గ్రీష్మ 580 మార్కుల ద్వితీయ, 578 మార్కులు సాధించిన కోరాడ ధనుశ్రీ తృతీయ స్థానంలో నిలిచారు. 228 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 185మంది ఉత్తీర్ణులయారు. దీంతో పాఠశాల 83 శాతం ఉత్తిర్ణత సాధించింది. ఎల్లపువానిపాలెం జడ్పీ పాఠశాలకు చెందిన డి.మనీషా 582 మార్కులు సాధించి ప్రథమ స్థానం, 577 మార్కులతో మంజూషా ద్వితీయ, 574 మార్కులతో చైతన్య తృతీయ స్థానంలో నిలిచారు. పాఠశాలలో 66 మందిలో 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. స్థానిక హెచ్‌సీ వెంకటాపురం (పద్మనాభగర్) పాఠశాలకు చెందిన పి.అనూష 560 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. 539 మార్కులతో లహరి ద్వితీయ స్థానంలో, 538 మార్కులతో వెంకటసాయి తృతీయ స్థానంలో నిలిచారు. పాఠశాలలోని 55 మందిలో 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కొత్తపాలెం జడ్పీ పాఠశాలకు చెందిన ఎం.ఉమామహేశ్వరి 565 మార్కులతో ప్రథమ స్థానం, 562 మార్కులతో ఎం.షర్మిల ద్వితీయ, 550 మార్కులతో జి. నీలవేణి తృతీయ స్థానంలో నిలిచారు. పాఠశాల నుంచి 50 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే 46 మంది ఉత్తీర్ణులై 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల (మేహాద్రిగెడ్డ)కు చెందిన ఎం.తేజశ్విని 542 మార్కులు సాధించి ప్రథమ స్థానం. 540 మార్కులతో వై.అఖిల ద్వితీయ స్థానంలో, 536 మార్కులతో టి.గ్రేసీ తృతీయ స్థానంలో నిలిచారు. పాఠశాల నుంచి 75 మంది విద్యార్థుల్లో 71మంది ఉత్తీర్ణత సాధించారు.

### వేపగుంట హైస్కూల్ ..

వేపగుంట: పది ఫలితాల్లో జిల్లా స్థాయిలోనే వేపగుంట హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 593మార్కులతో ఇండిగ శ్రీ దేద టాపర్‌గా నిలిచింది. ఆకేల శ్రీవర్షిణి 577, ఎల్‌యోగిత 574 ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాలలో 165మంది పరీక్షకు హజరవ్వగా 134 విద్యార్థులు ఉత్తీర్ణులయారు. ఏడుగురికి 550పైగా మార్కులు, 23 మంది 500కు పైగా మార్కులు సాధించినట్టు ఉపాధ్యాయులు చెప్పారు. ఇద్దరు అక్కాచెల్లెళ్లు వేపగుంట హైస్కూల్‌లో చదువుకున్నారు. ఇద్దరూ టాపర్లే. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో శ్రీవేద 593 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లోనే జిల్లాలోనే టాపర్‌గా నిలిచింది. గత ఏడాది అక్క శ్రీ తేజస్వినీ కూడా 585 మార్కులు సాధించి హైస్కూల్ టాపర్‌గా నిలిచింది. ప్రస్తుతం శ్రీ తేజస్వినీ న్యూజీవీడు ట్రిబుల్‌ఐటీ మొదటి సంవత్సరం చదువుతోంది. అక్క బాటలోనే తాను కూడా నడవాలని శ్రీవేద కోరుకుంటోంది.

### పెందుర్తి మండలంలో.. 84.39 శాతం

పెందుర్తి: పెందుర్తి మండలంలో ఉన్న 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1147మంది విద్యార్థులు హాజరు కాగా 968 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో 84.39 ఉత్తీర్ణతా శాతం నమోదైంది. మండలంలో 98 మంది 500 పైగా మార్కులు సాధించారు. పెందుర్తి ఉన్నత పాఠశాల నుంచి 308 మంది పరీక్షలకు హాజరుకాగా 237 మంది ఉత్తీర్ణులై 76.94 శాతం సాధించారు. పాత పెందుర్తి జడ్పీ పాఠశాలలో 66 మంది పరీక్షకు హాజరుకాగా 56 మంది ఉత్తీర్ణులయ్యారు. సరిపల్లి జడ్పీ హైస్కూల్‌లో 50 మందిలో 39 మంది, జడ్పీహెచ్‌ఎస్ జుత్తాడలో 128 మందికి 119 మంది , జడ్పీహెచ్‌ఎస్ గుర్రంపాలెంలో 44 మంది పరీక్షకు హాజరుకాగా 36 మంది ఉత్తీర్ణులయ్యారు. జడ్పీహెచ్‌ఎస్ గొరపల్లిలో 22 మందిలో 21 మంది, జెడ్పీహెచ్‌ఎస్ రాంపురంలో 28 మందిలో 25 మంది ఉత్తీర్ణులయ్యారు. జెడ్పీహెచ్‌ఎస్ వేపగుంటలో 165 మందిలో 134 మంది, .జెడ్పీహెచ్‌ఎస్ చింతలగ్రహారంలో 103 మందిలో 99 మంది, జెడ్పీహెచ్‌ఎస్ చినముషిడివాడ శాంతినగరంలో 43 మంది పరీక్షకు హాజరుకాగ 24 మంది ఉత్తీర్ణులయ్యారు. జడ్పీహెచ్‌ఎస్ నరవలో 123 మందిలో111 మంది, పెందుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్ గ్రీష్మ 590 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.

## శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి విజన్ సిస్టమ్ బహూకరణ

వేపగుంట 23 (ఆంధ్రజ్యోతి): శంకర్ ఫౌండేషన్‌కంటి ఆసుపత్రికి రూ.50లక్షలు విలువైన అల్కాన్ కన్సల్టేషన్ విజన్ సిస్టమ్‌ను ఐనాక్స్ ఎయిర్ ప్రొడెక్ట్స్ సంస్థ అందించింది. రీజనల్ మేనేజర్ ఎస్.వీ.ఎస్ రాజు మాట్లాడుతూ, భవిష్యత్తులోనూ శంకర్ ఫౌండేషన్ చేస్తున్న ఉచిత కంటి సేవలకు తమ వంతు సహకారం ఉంటుదని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ మెనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణ కుమార్, జీ.ఎమ్. కె.రాధాకృష్ణ, డాక్టర్ టి.కృష్ణ, డీజీఎమ్ వి. రమేశ్‌కుమార్, కె.బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీగణపతి స్వామి ఆలయ వార్షికోత్సవం

వేపగుంట ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): నాయుడుతోట కృష్ణానగర్‌లో కొలవైన శ్రీ లక్ష్మీగణపతి స్వామి ఆలయం 14వ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. వార్షికోత్సవాలు పురస్కరించుకొని ఆలయంలో స్వామి వారికి 18 రకాల సుంగధ ద్రవ్యాలతో అభిషేకాలు, అష్టోత్ర సహస్రనామార్చన, షోడశనామర్చాన, శ్రీ లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. ఉదయం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం 3వేల మందికి నిర్వహించిన అన్నసంతర్పణకు నాగిశెట్టి పైడయ్య, వరలక్ష్మీ దంపతులు ఆర్థిక సహాయం చేశారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## ఉగ్ర దాడిలోని మృతులకు నివాళి


సంతాపం వ్యక్తంచేస్తున్న బీజేపీనేత కరణంరెడ్డి నరసింగరావు, నాయకులు

ఉక్కుటౌన్‌షిప్,ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీరులో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం పిరికిపంద చర్యని బీజేపీ స్థానిక కన్వీనర్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. బుధవారం పాత గాజువాక నుంచి కొత్త గాజువాక వరకూ నిర్వహించిన సంతాప ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీరు పర్యటణకు వెళ్లిన అమాయక టూరిస్టులను ఐడీ కార్డులు అడిగి హిందూ మతానికి చెందిన వారిని అత్యంత కిరాతకంగా కాల్చి చంపటం హేయమైన చర్యగా భావిస్తున్నారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పీఎం మోదీ, హోంమంత్రి అమిత్ షా స్పందించారన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బాటా శ్రీను,శశిధరణ్ పిళ్లై,యల్లాజీరావు, నూకరాజు, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### కొవ్వొత్తులతో నివాళి

కూర్మన్నపాలెం: కాశ్మీరులో మృతి చెందిన టూరిస్టుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ బుధవారం రాత్రి జీవీఎంసీ 87 వార్డు రామాలయం వద్ద వడ్లపూడి విశాఖ స్టీలు ఎంప్లాయాస్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాటూరి రాము, అప్పలరాజు మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీశ్, అచ్చిబాబు, కృష్ణ,శివ, శ్రీను, నరేశ్, నాగేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## షిప్‌యార్డు అభివృద్ధిలో కాంట్రాక్టు కార్మికులు కీలకం

మల్కాపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) షిప్‌యార్డు అభివృద్ధిలో కాంట్రాక్ట్ కార్మికులుకీలక భూమిక పోషిస్తున్నారని, వీరికి మరింత శిక్షణఇస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని షిప్‌యార్డు సీఎండీ హేమంత్‌ఖత్రీ పేర్కొన్నారు. షిప్‌యార్డులో స్కిల్ ఇండియా మిషన్‌తో సమం చేస్తూ కాంట్రాక్ట్ వర్క్‌మేన్‌లకు మార్గ దర్శకాలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఈ ఈ కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. షిప్‌బిల్డింగ్ టెక్నాలిజీతో పాటు వారి సామర్థ్యాలను పెంచుతామన్నారు. హెచ్‌ఎస్‌ఎల్ శ్రామిక శక్తితో పెట్టుబడులు పెట్టడం ద్వారా , ఓడల నిర్మాణంలో నాణ్యత మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 23 నుంచి 25వ వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి షిప్‌బిల్డింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

## చెత్తాచెదారం తొలగింపు

▸ 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్

గాజువాక, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 72వ వార్డు పరిధి మెహర్ నగర్‌లో భారీ భవనాల మధ్య ఖాళీ స్థలం డంపింగ్ యార్డుగా ఈ నెల 16న 'ఆంధ్రజ్యోతి'లో 'ఖాళీ స్థలమా. . డంపింగ్ యార్డా!' అనే శీర్షికతో ప్రచురితమైన తక్షణమే అధికారులు స్పందించి సదరు స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలను త్వరితంగా తొలగించాలని సదరు యజమానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.ఈశ్వరరావు, సిబ్బంది సూచించడంతో బుధవారం ఇక్కడి వ్యర్థాలను ఎక్స్‌కవేటర్‌తో పూర్తిగా తొలగించారు. స్థల యజమాని జేసీపీ సహాయంలో స్థలంలో పిచ్చ మొక్కలను తొలగించి శుభ్రపరిచారు.


మెహర్‌నగర్‌లో ఎక్స్‌కవేటర్‌తో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న దృశ్యం

## కశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన


కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, తదితరులు

గోపాలపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తూ పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లోని గాంధీ విగ్రహం దగ్గర జరిగిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబుతో పాటు పలువురు టీడీపీ కార్యకర్తలు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ఇదొక క్రూరమైన, అమానవీయ చర్యాని, ఉగ్రమూకలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు వార్డుల నేతలు పాల్గొన్నారు.

## చిత్రలేఖన పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు


చిత్రలేఖనం పోటీల్లో విజేతలతో అధ్యాపకులు

గోపాలపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విజయవాడలో డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పోటీల్లో పాల్గొన్న ఎం. సుస్మిత, కె. శర్వాణి, జె. లక్ష్మి, కె. రేష్మశ్రీ స్వర్ణ పతకాలు సాధించారు. అదే విధంగా సీహెచ్. తేజశ్విని, పి. జయంతి, పి. తేజశ్విని, కె. ఉమామహేశ్వరి రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా చిత్రలేఖన పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించడం సరికాదు

▸ పీవోడబ్ల్యు ప్రతినిధులు

పెందుర్తి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): చినముషిడివాడలోని ఆక్సిజన్ డిఫెన్స్ కాలనీలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాన్ని బుధవారం రెవెన్యూ టౌన్‌ప్లానింగ్ అధికారులు తొలగించడం వివాదాస్పదమైంది. వారిపై పీవోడబ్ల్యు ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహం తొలిగింపు చర్యలను అడ్డుకున్నా దౌర్జన్యంగా విగ్రహాన్ని తొలగించారని పీవోడబ్ల్యు ప్రతినిధులు అన్నారు. ప్రజాసంఘాల మద్దతుతో పీవోడబ్ల్యు ప్రతినిధులు చినముషిడివాడలోని ఆక్సిజన్ డిఫెన్స్ కాలనీలో రోడ్డు ఆక్రమణలను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ కొంతకాలంగా నిరవధిక దీక్ష చేస్తున్నారు. ఇక్కడ రహదారిని ఆక్రమించి నిర్మాణాలు జరపడంపై కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశామని చెప్పారు. తహసీల్దార్ ఆనంద్‌కుమార్ ఆదేశాలుతో ఇటీవల జీవీఎంసీ, రెవెన్యూ కొంతమేర ఆక్రమణలను తొలిగించారు. ఈనేపథ్యంలో ప్రభుత్వస్థలంలో అనుమతి లేకుండా అంబేడ్కర్ వగ్రహం పెట్టారంటూ అధికారులు బుధవారం అంబేడ్కర్ విగ్రహాన్ని తొలిగించే ప్రయత్నం చేయగా పీవోడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకటలక్ష్మి సంఘం మహిళలు అడ్డుకున్నా ఫలితం లేకుండా పోయింది. విగ్రహాన్ని యథాస్థానంతో పెట్టకపోతే పోరాటం చేస్తామని వెంకటలక్ష్మి అన్నారు.


అంబేడ్కర్ విగ్రహం తొలగింపుతో మిగిలిన శిథిలాలు

# ఉన్నత స్థానాలే లక్ష్యంగా...

## పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల మనోగతం

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో పలువురు విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలనే లక్ష్యంతో మంచి మార్కులు సాధించేందుకు ఎంతో కష్టపడి చదివామని 'ఆంధ్రజ్యోతి' వద్ద తమ మనోగతాన్ని వెల్లడించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను పాటించడం వల్లే తాము మంచి మార్కులను సాధించగలిగామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో చదువుతూ అనుకున్న లక్ష్యాలను చేరుతామన్నారు.

### ఐఐటీ పూర్తి చేయడమే లక్ష్యం



పేరు: నారాయణశెట్టి సాయితన్వి
మార్కులు: 599/600
ఊరు: రాంపురం
లక్ష్యం: భవిష్యత్తులో ఐఐటీ పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతా
తల్లిదండ్రులు: తండ్రి కామేశ్వరరావు బిజినెస్, తల్లి రమాదేవి ఫార్మసిస్ట్

### జేఈఈలో చేరడమే ధ్యేయం



పేరు: శ్రీలేఖ రొంగలి
మార్కులు: 593/600
ఊరు: మురళీనగర్
లక్ష్యం: ఐఐటీ జేఈఈ చేరడమే..
కుటుంబం: తండ్రి ఆర్‌కే నాయుడు రైల్వే పోలీస్, తల్లి సీతాదేవి గృహిణి

### ఎంపీసీ అయ్యాక ఐఐటీలో చేరుతా



పేరు: డి.శ్రీక్షేత్ర
మార్కులు: 594/600
ఊరు: లలితానగర్
లక్ష్యం: ఎంపీసీ అయ్యాక ఐఐటీలో చేరుతా.జ
కుటుంబం : తండ్రి డి.కిరణ్‌కుమార్, ప్రైవేట్ ఉద్యోగి, తల్లి కల్పన, గృహిణి

### ఐఐటీ చేయడమే ధ్యేయం



పేరు: అనన్య
మార్కులు: 597/600
ఊరు: మధురవాడ
లక్ష్యం: ఐఐటీ చేయడమే నా ధ్యేయం
తల్లిదండ్రులు: తండ్రి నాగరాజు బ్యాంకు ఉద్యోగి, తల్లి ధనలక్ష్మి గృహిణి.

### చార్టర్డ్ అకౌంటెంట్ అవుతా..



పేరు: పొడుగు జయాదిత్య
మార్కులు: 594/600
ఊరు: శాంతిపురం, విశాఖ సిటీ
లక్ష్యం: చార్టెడ్ అకౌంటెంట్ కావాలని అనుకుంటున్నా..
కుటుంబం: తండ్రి పి.కల్యాణకుమార్ ప్రైవేటు కాలేజీ లెక్చరర్, తల్లి అమరజ్యోతి, గృహిణి.

### సివిల్ ఇంజనీరే ధ్యేయం



పేరు: ఐ.జశ్వంత్
మార్కులు: 593/600
ఊరు: కూర్మన్నపాలెం
లక్ష్యం: సివిల్ ఇంజనీర్ అవుతా
తల్లిదండ్రులు: తండ్రి సంతోశ్‌కుమార్ చిరు వ్యాపారి, తల్లి సంతోషికుమారి గృహిణి.

### సివిల్స్ రాసి కలెక్టర్ అవుతా



పేరు: హృదయ శాంతి
మార్కులు: 598/600
ఊరు: బక్కన్నపాలెం
లక్ష్యం: ఐఏఎస్ అవ్వాలని ఉంది.
తల్లిదండ్రులు: తండ్రి పోలారావు విశాఖ పోర్టు ఉద్యోగి, తల్లి సరోజిని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్

### నా టార్గెట్ సివిల్స్



పేరు: పెమ్మని రేమానంద
మార్కులు: 594/600
ఊరు: తాటిచెట్లపాలెం
లక్ష్యం: భవిష్యత్తులో సివిల్స్ రాయాలని లక్ష్యంగా పెట్టుకున్నా.
కుటుంబం: తల్లి మల్లిక ఆనంద్, గృహిణి

### ఉన్నత స్థానంలో నిలవాలి



పేరు: ఆర్‌వీఆర్ శ్రీహర్ష
మార్కులు: 593/600
ఊరు: శంకరమఠం
లక్ష్యం: మంచి స్థానంలో ఉండాలన్నదే లక్ష్యం
కుటుంబం: ఆర్.ప్రసాద్, ప్రైవేట్ ఉద్యోగి, తల్లి: ఆర్.లత

### సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడాలి



పేరు: గుర్రం రుచిత
మార్కులు: 594/600
ఊరు: మధురవాడ
లక్ష్యం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా
తల్లిదండ్రులు: తండ్రి శ్రీనివాస్ డ్రైవర్, తల్లి సంధ్య ఆస్పత్రిలో రిసెప్షనిస్టు

### ఐఐటీ సాధనపై దృష్టి సారిస్తా



పేరు: అబ్దుల్ సమీరబాను
మార్కులు: 598/600
ఊరు: పెందుర్తి
లక్ష్యం: టెన్త్ మార్కులను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో బాగా చదివి ఐఐటీ సాధన కోసం కృషి చేస్తా.
తల్లి: హబీబా హోంగార్డు

### సివిల్స్‌కు సిద్ధమవుతా..



పేరు: రెడ్డి భవ్యశ్రీ
మార్కులు: 592/600
ఊరు: కేజేపురం, కె.కోటపాడు, అనకాపల్లి జిల్లా
లక్ష్యం: సివిల్స్ సాధనకు కృషి
తల్లిదండ్రులు: తండ్రి సత్యనారాయణ వ్యవసాయ కూలీ, తల్లి నర్సమ్మ గృహిణి.

### జేఈఈ మెయిన్స్ టార్గెట్



పేరు: సునోమ తేజా ప్రసిద్
మార్కులు: 593/600
ఊరు: పాత గాజువాక
లక్ష్యం: జేఈఈ మెయిన్స్‌లో చేరాలన్నదే ముందున్న లక్ష్యం
కుటుంబం: తండ్రి ఎస్.కృష్ణ బ్యాంకు ఉద్యోగి, తల్లి కృష్ణవేణి, గృహిణి.

### కెరీర్‌లో మంచి స్థాయికి వెళతా



పేరు: పర్లపు యమున
మార్కులు: 593/600
ఊరు: రైల్వే న్యూ కాలనీ
లక్ష్యం:కెరీర్ పరంగా ఉన్నత స్థాయికి చేరాలి.
కుటుంబం: తండ్రి రమణ ప్రభుత్వ స్కూల్ టీచర్, తల్లి సంతోషికుమారి, ప్రైవేటుఉద్యోగి.

### ఐఏఎస్ కావాలని ఉంది



పేరు: డి.దాయివిక్
మార్కులు: 597/600
ఊరు: ఆదర్శనగర్
లక్ష్యం: భవిష్యత్తులో ఐఏఎస్ చేస్తా..
కుటుంబం: తండ్రి ప్రైవేటు ఉద్యోగి, తల్లి ప్రైవేటు స్కూల్ టీచర్

### ఐఐటీ చేయడమే లక్ష్యం



పేరు: కన్నం సుశాంత్
మార్కులు: 593/600
ఊరు: వెంకటాపురం, అనకాపల్లి జిల్లా
లక్ష్యం: ఐఐటీ చదవడం ముందున్న లక్ష్యం
కుటుంబం: తండ్రి చిరంజీవి మెకానిక్, తల్లి నూకరత్నం గృహిణి

### ట్రిపుల్ ఐటీలో చేరి ఇంజనీర్ అవుతా



పేరు: ఇండిగ శ్రీవేద
మార్కులు: 593/600
ఊరు: వేపగుంట
లక్ష్యం: ట్రిపుల్ ఐటీలో చేరి ఇంజనీర్ కావాలన్నదే లక్ష్యం
తల్లిదండ్రులు: తండ్రి శ్రీనివాసరావు దినసరి కూలీ, తల్లి లక్ష్మి టైలర్

### సైంటిస్టు అవ్వాలనుకుంటున్నా



పేరు: బద్వేటి కౌశిక్
మార్కులు: 592/600
ఊరు: ఎంవీపీ కాలనీ
లక్ష్యం: ఐఐటీ, సైంటిస్ట్
కుటుంబం: తండ్రి రాఘవేంద్ర అరబిందో ఫార్మాలో ఉద్యోగి, తల్లి సౌజన్య గృహిణి,

## టెన్త్ ఓపెన్ స్కూలు పరీక్షలలో 16.19 శాతం ఉత్తీర్ణత

విశాఖపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఏపీ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ఆధ్వర్యంలో నిర్వహించిన పది, ఇంటర్ పరీక్షా ఫలితాలు బుధవారం వెల్లడయ్యాయి. పదో తరగతి పరీక్షలకు 883 మంది హాజరుకాగా 143 (16.19 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 425 మందికి 53 మంది (12.47 శాతం), బాలికలు 458 మందికి 90 మంది (19.65 శాతం) పాసయ్యారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 1,196 మంది హాజరు కాగా 353 మంది (29.52 శాతం) పాసయ్యారు. పురుషులు 653కి 150 మంది (22.76 శాతం), మహిళలు 537కి 203 మంది (37.8 శాతం) ఉత్తీర్ణత సాధించారు.





## చంద్రమౌళికి ముఖ్యమంత్రి నివాళి

- కుటుంబీకులకు పరామర్శ
- విమానాశ్రయం నుంచి నిర్వహించిన శాంతి ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబునాయుడు



చంద్రమౌళి భౌతికకాయంపై జాతీయ పతాకాన్ని కప్పుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తదితరులు

గోపాలపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఉగ్రదాడిలో మృతిచెందిన నగరవాసి జేఎస్ చంద్రమౌళి పార్థివ దేహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం రాత్రి 8.34 గంటలకు ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి విశాఖపట్నం చేరుకున్న ఆయన విమానాశ్రయం బయట గల శ్రద్ధాంజలి స్థల్‌లో చంద్రమౌళి భౌతిక కాయానికి అంజలి ఘటించారు. అనంతరం చంద్రమౌళి కుటుంబీకులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విమానాశ్రయం నుంచి నిర్వహించిన శాంతి ర్యాలీలో చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యేలు పి.గణబాబు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, సుందరపు విజయ్‌కుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్, విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, టీడీపీ నేతలు గండి బాబ్జీ, పీలా గోవింద సత్యనారాయణ, పలువురు బీజేపీ నేతలు ర్యాలీలో పాల్గొన్నారు.

### విమానాశ్రయానికి పెద్దఎత్తున తరలివచ్చిన జనం

చంద్రమౌళి పార్థివ దేహాన్ని నగరానికి తీసుకువస్తున్నట్టు తెలియడంతో పెద్దఎత్తున జనాలు విమానాశ్రయానికి చేరుకున్నారు. శాంతి ర్యాలీలో చంద్రబాబుతో పాటు పాల్గొని సంఘీభావం తెలిపారు.

### తిరిగి ప్రయాణమైన చంద్రబాబు

చంద్రమౌళికి నివాళులర్పించడానికి నగరానికి వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు కార్యక్రమం ముగిశాక రాత్రి 10.15 గంటలకు ప్రత్యేక విమానంలో విజయవాడ బయలుదేరి వెళ్లారు.

## కార్పొరేటర్ మూర్తియాదవ్ బ్లాక్ మెయిలర్

- అతనిపై పరువునష్టం దావా వేస్తా
- డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జియ్యాని శ్రీధర్

విశాఖపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జనసేనకు చెందిన 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ బ్లాక్‌మెయిలర్ అని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆరోపించారు. తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలేనని ఖండించారు. అతనిపై పరువునష్టం దావా వేయడంతోపాటు చట్టపరంగా ముందుకువెళతానన్నారు. బుధవారం హోటల్ మేఘాలయలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ మూర్తియాదవ్ చిరిగిన బట్టలతో తిరుగుతున్నప్పుడు తానే యూత్ కాంగ్రెస్‌లో చేర్పించానన్నారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు ప్రతిరోజూ ఖరీదైన ప్రెస్‌మీట్‌లు ఎలా పెట్టగలుగుతున్నాడని ప్రశ్నించారు. తాను ఆనందపురం మండలంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రహరీ నిర్మించానని, గుడిలోవలో ప్రభుత్వ భూమిలో విలాసవంతమైన ఇల్లు నిర్మించానని, ఎన్ఏడీ జంక్షన్‌లో గ్రీన్‌బెల్ట్‌ను ఆక్రమించానని, 52వ వార్డులో శ్మశానం ఆక్రమించానని మూర్తియాదవ్ ఆరోపణలు చేశారని, వాటిపై తగు విచారణ జరిపి భూములను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశానన్నారు. రాజకీయం ముసుగులో ప్రెస్‌మీట్‌లు పెట్టే మూర్తియాదవ్ సాయంత్రం అయ్యేసరికి స్టార్ హోటల్‌కు వెళ్లి సెటిల్‌మెంట్‌లు చేసుకుంటారని శ్రీధర్ ఆరోపించారు. మూర్తియాదవ్‌కు దమ్ముంటే తనపై పోటీ చేసి గెలవాలని సవాల్ చేశారు. మరో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మాట్లాడుతూ మూర్తియాదవ్‌కు ఎవరో బుద్ధిచెప్పాల్సిన అవసరం లేదని, ఆ వార్డు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో వైసీపీ ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు శశికళ, కోరుకొండ స్వాతి, నేతలు మొల్లి అప్పారావు, గొలగాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ మేయర్ ఎన్నికకు ప్రిసైడింగ్ అధికారిగా జేసీ

విశాఖపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఈనెల 28వ తేదీన జరగనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్ ఎన్నికకు ప్రిసైడింగ్ (ఎన్నికల) అధికారిగా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌ను నియమిస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు తీసుకోవాల్సిన చర్యల గురించి జీవీఎంసీ అదనపు కమిషనర్లు రమణమూర్తి, ఎస్ఎస్ వర్మలను తన ఛాంబర్‌కు పిలిపించుకుని జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు.



ఆశీలమెట్ట సంపత్ వినాయగర్ ఆలయ సమీపంలో వైశ్యరాజు జ్యూవెలర్స్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న లగడపాటి కిరణ్‌కుమార్

## ఘనంగా వైశ్యరాజు జ్యూవెలర్స్ షోరూమ్ ప్రారంభం

సిరిపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఆశీలమెట్ట సంపత్ వినాయగర్ ఆలయం సమీపంలో వైశ్యరాజు జ్యూవెలర్స్ 18 కేటీ గోల్డ్ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను వినాయగర్ ప్యారడైజ్ భూస్వాములు లగడపాటి కిరణ్‌కుమార్, మంత్రి శేషగిరిలు గ్రౌండ్, రెండో ఫ్లోర్‌ను ప్రారంభించారు. మూడో ఫ్లోర్‌ను జామి నగేష్ ప్రారంభించారు. ముందుగా జామి తిరుపతిరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. జామి భోజరాజు మొదటి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వైశ్యరాజు జ్యూయలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరిరాజు మాట్లాడుతూ బంగారం ధర రోజురోజుకూ పెరుగుతున్న సమయంలో ప్రతిఒక్కరికీ ఆభరణాలు అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశంతో 18 కేటీ గోల్డ్ ఎక్స్‌క్లూజివ్ షోరూంను ఏర్పాటు చేశామన్నారు. వినూత్న డిజైన్లతో అత్యధిక కలెక్షన్లలో 18 కేటీ జ్యూయలరీ అందుబాటులో ఉంటుందన్నారు. ఇండియాలో ప్రప్రథమంగా 18 కేటీ గోల్డ్ ఎక్స్‌క్లూజివ్ షోరూం తమదేనని తెలియజేశారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా 18 కేటీ జ్యూయలరీపై తరుగు (వీఏ) 6 శాతం నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈ ఆఫర్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. తక్కువ ధరలో 18 కేటీ బంగారు ఆభరణాలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్యరాజు జ్యూయలర్స్ చైర్మన్ ఫల్గుణరాజు, సంస్థ డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్, వైశ్యరాజు కిరణ్ కుమార్‌రాజు పాల్గొన్నారు. ప్రారంభం సందర్భంగా కస్టమర్లతో షోరూం సందడిగా కనిపించింది.





విద్యార్థులను అభినందిస్తున్న విద్యా సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

## టెన్త్ ఫలితాల్లో శ్రీవిశ్వ విజయభేరి

సీతమ్మధార, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): శ్రీవిశ్వ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. విశాఖపట్నంలో శ్రీవిశ్వ విద్యా సంస్థ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే వంద శాతం ఫలితాలు సాధించిందని చైర్మన్ కెఎస్‌హెచ్‌ఆర్‌కె ధర్మరాజు, డైరెక్టర్ పి.సూర్యనారాయణలు తెలిపారు. షేక్ సాహజిద్ అహ్మద్ 594 , రెడ్డి బాల ఆదిత్య 593, పసుపులేటి శశాంక్ 591, జె.మహతి 589, ఎం.సాహితి 588, మాసపు రోహిత్ 580 మార్కులు సాధించారన్నారు. 550కి పైగా 53 మంది, 500కు పైగా 91 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు.

## పదో తరగతిలో సత్తా చూపిన ప్రియాంక విద్యార్థులు



సాయి యామిని 595/600



ఈ.దుర్గాభవాని 592/600

అల్లిపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో అల్లిపురం ప్రియాంక విద్యోదయ విద్యార్థులు జిల్లా స్థాయిలో సత్తా చాటారు. వెత్స సాయి యామిని 595/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈగల దుర్గాభవాని జ్యోతిక 592/600, కె దయానాథ్, దండు కావ్యలు 590 మార్కులు సాధించారు. 190 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు.


## 'పది'లో తిరుమల విజయకేతనం





ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో విద్యా సంస్థ చైర్మన్ తిరుమలరావు, తదితరులు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో తిరుమల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. విశాఖపట్నం తిరుమల విద్యార్థులు కె.దుర్గకాశ్యప్, కె.శ్రీవల్లి 596/600, జి.వెంకట్ వరుణ్ వర్షిత్, బి.కీర్తిశ్రీ, ఎం.కల్యాణ్‌రామ్ 595 మార్కులు, ఎ.క్యాతీ మోధిక, కె.తస్వీర్, ఎల్.హన్సుజా, ఎన్.అమృతవర్షిణీ, వై.అర్పిత విజయ 594 మార్కులు సాధించారన్నారు. 590 మార్కులపైన 42 మంది, 585 మార్కులపైన 96 మంది, 570 మార్కులపైన 281 మంది, 565 మార్కులపైన 321 మంది, 550 మార్కులపైన 408 మంది, 500మార్కులపైన 510 మంది, 400 మార్కులపైన 545 మంది విద్యార్థులు సాధించారన్నారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని రెసిడెంట్ డైరెక్టర్స్ ఇ.మృత్యుంజయరావు, కేఎస్‌వీవీ సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, జి.సతీష్‌బాబులు అభినందించారు.


## ప్రతిభ చూపిన శ్రీచైతన్య విద్యార్థులు



అనీషా (599/600)



హృదయశాంతి (598/600)



సమీరాభాను (598/600)

మహారాణిపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని యండ అనీషా 599 మార్కులు సాధించింది. అబ్దుల్ సమీరా బాన్ 598, బి.హృదయశాంతి 598 మార్కులు సాధించారు. సుమారు 40 మంది 595 మార్కులు, 257 మందికి 590 కి పైగా మార్కులు వచ్చినట్లు శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తెలిపింది. ప్రిన్సిపాల్స్, అకాడమిక్ డీన్స్ గరిష్ట మార్కులు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.